epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
తెలుగు దినపత్రిక
**విలేకరులు కావలెను**
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ, విశేష ప్రజాదారణ పొందుతున్న 'సమయం న్యూస్' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను. ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించండి.
**7036644111, 9490140565**

సంపుటి: 19 | సంచిక: 180 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 8 మే 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

# కరీంనగర్ కదనరంగం
## బండి వర్సెస్ కౌశిక్ రెడ్డి



- డ్రగ్స్ ఆరోపణలతో మొదలైన మాటల యుద్ధం..
- "బట్టతల" కామెంట్స్‌తో బీజేపీ శ్రేణుల ఆగ్రహం
- కరీంనగర్‌లో హింసాత్మక ఘర్షణలకు ఆజ్యం
- గంగుల క్యాంప్ ఆఫీసుపై బీజేపీ కార్యకర్తలు
- లాఠీచార్జి చేసి చెదరగొట్టిన పోలీసులు
- సిరిసిల్ల నుంచి కరీంనగర్ వరకు ఉద్రిక్తత..
- బీజేపీ-బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట
- రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా ఘర్షణలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయాలు ఒక్కసారిగా అగ్నిపర్వతాన్ని తలపిస్తున్నాయి. మాటల యుద్ధం కాస్తా భౌతిక దాడులకు దారితీయడంతో కరీంనగర్ వీధులు రణరంగాన్ని తలపించాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన డ్రగ్స్ ఆరోపణలకు ప్రతిగా, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యక్తిగత విమర్శలు జిల్లాలో చిచ్చుపెట్టాయి. ఈ క్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీసు వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తున్నాయి.

3



# పేదోడికి ఇల్లే లక్ష్యం

## గృహ విప్లవానికి 'ఇందిరమ్మ' శ్రీకారం!
### రెవెన్యూ శాఖలో భారీ సంస్కరణలు
### లక్ష దాటిన మండలాలకు అదనపు తహశీల్దార్ల నియామకం
### ఉమ్మడి జిల్లాల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

రాష్ట్రంలోని పేదవాడి సొంత ఇంటి కల సాకారమయ్యే కాలం దగ్గర పడిందా..? భూ వివాదాల సుడిగుండంలో చిక్కుకున్న సామాన్యుడికి శాశ్వత విముక్తి లభించబోతోందా..? అంటే అవుననే సంకేతాలు ఇస్తోంది ప్రజా ప్రభుత్వం. గృహ నిర్మాణ రంగంలో పెను మార్పులు తీసుకువస్తూ, రెవెన్యూ శాఖలో అస్వస్థతను తొలగించే దిశగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వేసిన అడుగులు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

**హైదరాబాద్, మే 7:** తెలంగాణలోని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను నిజం చేయడమే లక్ష్యంగా 'ప్రజా ప్రభుత్వం' గృహ విప్లవానికి నాంది పలికిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజాప్రతినిధులు, కలెక్టర్లతో ఆయన సుదీర్ఘ సమీక్షా నిర్వహించారు. ఇల్లు, భూమి అనేవి కేవలం ఆస్తులు కావని, అవి ప్రతి పేద కుటుంబానికి ఆత్మ గౌరవ ప్రతీకలని ఆయన పేర్కొన్నారు.

మిగతా 2లో



## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి
- నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026లో మంత్రి శ్రీధర్ బాబు

2

# సంపద సృష్టితోనే అభివృద్ధి సాధ్యం
### అభివృద్ధి లేకుంటే సంక్షేమం లేదు
### కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు



5

**అమరావతి, మే 7:** అభివృద్ధి లేకుంటే సంపద లేదని.. సంపద లేకుంటే సంక్షేమం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మనం అందించే సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ గురువారం సచివాలయంలో జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. అధికారులు సమష్టిగా పనిచేసి.. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ప్రజాసమస్యలను వందశాతం పరిష్కరించాలని మార్గనిర్దేశర చేశారు. వారసత్వంగా రూ.9,74,000 కోట్లు అప్పుగా వచ్చాయని సీఎం చంద్రబాబు తెలిపారు. జగన్ హయాంలో కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన స్కీముల నుంచి రూ. 10వేల కోట్లు డైవర్ట్ చేశారని ధ్వజమెత్తారు.

మిగతా 5లో



### ఫార్మా సిటీ రైతుల పక్షాన
## పోరాడుతాం
బషీర్‌బాగ్ అఖిలపక్ష సమావేశంలో కవిత హెచ్చరిక

3

# పెళ్లి విందులో 'ఫుడ్ పాయిజన్'

- 44 మందికి అస్వస్థత
- స్పందించిన మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే సత్యానందరావు

5





# శ్రీవారి లడ్డూ కల్తీపై యాక్షన్ ప్లాన్
రంగంలోకి ఉన్నత స్థాయి కమిటీ!
ఏకసభ్య కమిషన్ నివేదికపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎస్ ఉత్తర్వులు


5



### డ్రగ్స్ కేసులో పట్టుబడితే
# పీడీ యాక్ట్

- డ్రగ్స్ సరఫరా చేస్తోన్న వారి ఆస్తులూ సీజ్
- డ్రగ్స్ వినియోగం కట్టడే తొలి ప్రాధాన్యం
- యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ యజమాన్యాలపై చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా డీ అడిక్షన్ సెంటర్లు
- ఈగల్ ఫోర్స్‌పై సమీక్షలో డీజీపీ సీవీ ఆనంద్

వివరాలు 2వ పేజీలో



# సామాన్యుడిలా సీఎం కాన్వాయ్!
### విమానాశ్రయం నుంచి సాధారణ రద్దీలోనే ప్రయాణం
### పోలీసులకు రేవంత్ రెడ్డి ఆదేశం

తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజలకు ఆటంకం కలిగించొద్దంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి డీజీపీని బుధవారం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఆయన కాన్వాయ్ సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణం చేసింది.


2

# ఖైదీతో ప్రేమ.. ఖాకీతో పెళ్లి!

- మాజీ నేరస్తుడిని పెళ్లాడిన లేడీ డిప్యూటీ జైలర్
- మధ్యప్రదేశ్‌లో ఆసక్తికర ఉదంతం
- మతాలు వేరైనా, హోదాలు అడ్డువచ్చినా ఒక్కటైన జంట
- వేదమంత్రాల సాక్షిగా వివాహం

4





# సామాన్యుడిలా సీఎం కాన్వాయ్!

**విమానాశ్రయం నుంచి ఇంటికి సాధారణ రద్దీలోనే ప్రయాణం**

**పోలీసులకు రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశం**

**హైదరాబాద్, మే 7:** తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజలకు ఆటంకం కలిగించొద్దంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి డీజీపీని బుధవారం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఆయన కాన్వాయ్ సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణం చేసింది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి తన నివాసానికి రెగ్యులర్ ట్రాఫిక్‌లోనే సీఎం వెళ్లడం విశేషం. తన కాన్వాయ్ రాకపోకల కోసం నగరవ్యాప్తంగా ప్రజల వాహనాలను నిలిపివేయొద్దంటూ నిన్న సీనియర్ పోలీసు అధికారులకు సీఎం ఆదేశించారు. రోడ్లపై ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యల్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ఈ నేపథ్యంలో సీఎం కాన్వాయ్ కదలికల సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయడానికి బదులుగా ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఒకే లేన్‌లో కదలడానికి అనుమతించారు.

# డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్

**డ్రగ్స్ సరఫరా చేస్తోన్న వారి ఆస్తులూ సీజ్**

**రాష్ట్రవ్యాప్తంగా డీ అడిక్షన్ సెంటర్లు**

**ఈగల్ ఫోర్స్‌పై సమీక్షలో డీజీపీ సీవీ ఆనంద్**



**హైదరాబాద్, మే 7:** తరుచూ డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారిపై పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామని డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. డ్రగ్స్ సరఫరా చేస్తోన్న వారిని గుర్తించి వారి ఆస్తులనూ సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన డ్రగ్స్ వినియోగాన్ని కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని వెల్లడించారు. నార్కోటిక్స్‌పై తాము అత్యంత అప్రమత్తంగా ఉన్నామని వివరించారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా హైదరాబాద్ లోని తన కార్యాలయంలో ఆయన ఈగల్ ఫోర్స్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఇక నుంచి యూనివర్సిటీలతో పాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణపై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా శిక్షణ ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించినట్లు వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. కాగా ఈగల్ విభాగంలో లో సిబ్బంది కొరత ఉందన్న ఆయన సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# నిజాయితీ, సేవాభావంతో పనిచేయండి

**భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి**

**ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి పొంగులేటి పిలుపు**

**హైదరాబాద్, మే 7:** ఎంతో మంది మధ్య పోటీపడి, నిబద్ధతతో కష్టపడి సాధించిన గ్రూప్–1 డిప్యూటీ కలెక్టర్ల ఉద్యోగాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు సూచించారు. వ్యక్తిగతంగానే కాకుండా ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలని, ముఖ్యంగా సమాజంలోని 'పూరెస్ట్ ఆఫ్ ది పూర్' కు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలవాలని ఉద్బోధించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 44 మంది గ్రూప్–1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించాల్సిన కీలక బాధ్యత రెవెన్యూ శాఖ అధికారులపై ఉంటుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఛాలెంజ్‌గా స్వీకరించి ముందుకు సాగితే కలిగే సంతృప్తి అమూల్యమని అన్నారు. దర్పవంతమైన సేవలతో భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని యువ అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పేదోడికి ఇల్లే సంకల్పం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, సొంత స్థలం ఉన్న పేదలకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ పథకం అమలులో కలెక్టర్లకే పూర్తి అధికారాలు కల్పించామని, మొదటి విడత బిల్లు పడిన లబ్ధిదారులకు తదుపరి నిధులు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎక్కడైనా పొరపాట్లు లేదా అక్రమాలు జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కూడా ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పాలనా సౌలభ్యం కోసం రెవెన్యూ శాఖలో కీలక మార్పులు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో పనిభారం తగ్గించేందుకు అదనంగా మరో తహశీల్దార్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే, ఆర్డీవోలకు గతంలో కంటే విస్తృతమైన అధికారాలు కల్పించామని, అయితే వీటిని ప్రజల సమస్యల పరిష్కారానికి కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల కోసం కొత్త భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఏళ్ల తరబడి నెలకొన్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. భూ రికార్డుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం తీసుకురావడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని, సర్వే మరియు సెటిల్‌మెంట్స్ ద్వారా సమగ్ర సంస్కరణలు అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో ఇళ్ల కోసం సేకరించి మిగిలిపోయిన భూముల్లో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని తమ ప్రాంతాల్లోని క్షేత్రస్థాయి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.



# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి
- నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026లో మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్, మే 7:** అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా... వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు సీతక్క శుభవార్త

- వడ్డీలేని రుణాలు 5 నుంచి పది లక్షలకు పెంపు
- ఈ మొత్తాలకు ప్రభుత్వమే వడ్డీల చెల్లింపు
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి



**హైదరాబాద్, మే 7:** మహిళా స్వయం సహాయక బృందాలకు మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ. 10 లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల రుణాలకు ఈ ఏడాది వడ్డీల కోసం రూ. 2,500 కోట్లు ఖర్చు చేస్తామని వివరించారు. అప్పటి వరకు అర్హత గల మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కల్పించామన్నారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ. 10 లక్షలకు పెంచుతున్నామని వివరించారు. మహిళలపై భారాన్ని దించేందుకు వడ్డీ లేకుండా రెట్టింపు లోన్లు ఇస్తున్నామన్నారు. బ్యాంకులకు రీ పేమెంట్ బాగా చేస్తున్నారంటూ మహిళా సంఘాలపై ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రశంసలు కురిపించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం యజ్ఞంలా తామంతా పని చేస్తున్నామని వివరించారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే వడ్డీ లేని రుణాలు ఇప్పించి ఆర్థికంగా మహిళలను ఎదిగేలా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. 40 శాతం పంట కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. ఏడాది రూ. 26 వేల కోట్లకు పైగా మహిళలకు బ్యాంకు రుణాలుగా అందిస్తున్నట్లు మంత్రి సీతక్క వివరించారు. మహిళల ఆర్థిక సాధికారతలో ఇది ఒక మైలురాయి అని అభివర్ణించారు. ఇది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో మహిళలకు పట్టుమని రూ. పది వేల లోన్ ద్వారా లభించేవి కాదన్నారు. ఇప్పుడు అదే మహిళలకి బ్యాంకులు లక్షలాది రూపాయలు లోన్ రూపంలో అందిస్తున్నాయని వివరించారు. పేదరికం వల్లే తాను నక్సలైట్లలో చేరానని ఈ సందర్భంగా సీతక్క గుర్తు చేసుకున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడి కారణంగా సామాన్యులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధ చూడ లేక తాను తుపాకీ పట్టానని వివరించారు. ఆ అనుభవంతోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు కల్పించాలనే సంకల్పంతో తాము పని చేస్తున్నామని మహిళా స్వయం సహాయక బృందాలకు మంత్రి సీతక్క తెలిపారు. నిర్మల్ జిల్లా జీరో ఎన్‌పీఏ సాధించిందని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ విజయలక్ష్మిని మంత్రి సీతక్క అభినందించారు. నిర్మల్ జిల్లా తరహాలోనే అన్ని జిల్లాలు వంద శాతం బ్యాంకులకు రీపేమెంట్ చేయాలని సూచించారు. బ్యాంకర్ల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టాలని మహిళా సంఘాలకు మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు సరళమైన పద్ధతిలో లోన్లు ఇవ్వాలని ఈ సందర్భంగా బ్యాంకర్లకు మంత్రి సూచించారు. బ్యాంకులకు తాము గ్యారెంటీ ఇస్తున్నామని చెప్పారు. పూర్తిస్థాయిలో రీపేమెంట్ చేసే బాధ్యత తమదన్నారు. వ్యక్తులకు లోన్ ఇస్తే ఎగ్గొట్టే ప్రమాదం ఉంటుందని.. అదే మహిళా శక్తికి సహకరిస్తే మీ నగదుకు భద్రత లభిస్తుందని మంత్రి సీతక్క తెలిపారు.

# ప్రాణాలు తీసిన ఈత సరదా

**హల్దీ వాగులో మునిగి ముగ్గురి మృతి**

**శుభకార్యానికి వెళ్లి శవాలై తిరిగొచ్చిన వైనం**

**నర్సాపూర్‌లో మిన్నంటిన రోదనలు**

**సిద్దిపేట, మే 7:** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు హల్దీ వాగులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఒక శుభకార్యానికి హాజరై, ఆ సంతోషాన్ని పంచుకోవాల్సిన యువకులు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబాల్లో తీరని శోకం మిగిలింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన ప్రశాంత్ (27), వికాస్ (27), ఆనంద్ రెడ్డి (27) అనే ముగ్గురు స్నేహితులు బుధవారం నాడు మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగిన ఒక పెళ్లి వేడుకకు హాజరయ్యారు. వివాహ వేడుక అనంతరం, గురువారం ఉదయం తిరుగు ప్రయాణంలో సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం సమీపంలోని హల్దీ వాగు వద్దకు చేరుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. సరదాగా వాగులో ఈత కొట్టాలని నిర్ణయించు కున్నారు. వాగులోకి దిగిన ఈ ముగ్గురు స్నేహితులకు నీటి లోతుపై అవగాహన లేకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. గల్లంతైన యువకుల కోసం స్థానికులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం పోలీసులు, గజ ఈతగాళ్ల సహాయంతో గాలించగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులంతా ఒకే వయసు వారు (27 ఏళ్లు) కావడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే ఊరికి చెందిన



ముగ్గురు యువకులు, అందులోనూ ప్రాణ స్నేహితులు ఇలా ఒకేసారి మృతి చెందడంతో నర్సాపూర్‌లో విషాదం నెలకొంది. పెళ్లికి వెళ్లి వస్తామని చెప్పిన కొడుకులు శవాలై రావడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జలాశయాలు, వాగుల వద్దకు వెళ్లేటప్పుడు యువత అప్రమత్తంగా ఉండాలని, నీటి లోతు తెలియకుండా లోపలికి వెళ్లడం ప్రాణాంతకమని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.

# కరీంనగర్ కదనరంగం



- డ్రగ్స్ ఆరోపణలతో మొదలైన మాటల యుద్ధం
- "బట్టతల" కామెంట్స్‌తో బీజేపీ శ్రేణుల ఆగ్రహం
- కరీంనగర్‌లో హింసాత్మక ఘర్షణలకు ఆజ్యం
- గంగుల క్యాంప్ ఆఫీసుపై బీజేపీ కార్యకర్తలు
- లాఠీ-చార్జి చేసి చెదరగొట్టిన పోలీసులు
- సిరిసిల్ల నుంచి కరీంనగర్ వరకు ఉద్రిక్తత
- బీజేపీ-బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట
- రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా ఘర్షణలు



**కరీంనగర్, మే 7:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం ఇప్పుడు ప్రత్యక్ష ఘర్షణలకు దారితీసి రాష్ట్ర రాజకీయాల్లో భారీ కలకలం రేపుతోంది. కేటీఆర్‌పై బండి సంజయ్ చేసిన డ్రగ్స్ ఆరోపణలతో మొదలైన వివాదం.. ఇప్పుడు బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ రాజకీయ సమరంగా మారిపోయింది. పరస్పర ఆరోపణలు, దాడులు, నిరసనలు, పోలీసుల జోక్యంతో కరీంనగర్ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటున్నారని.. ఆయన డ్రగ్స్ టెస్టుకు రావాలని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా స్పందించగా.. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బండి సంజయ్‌పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "డ్రగ్స్ గురించి మాట్లాడే ముందు బండి సంజయ్ తానే ముందుగా టెస్టుకు రావాలి. తంబాకులో డ్రగ్స్ కలిపి తీసుకోవడం వల్లే ఆయనకు బట్టతల వచ్చింది" అంటూ చేసిన కామెంట్స్ రాజకీయ వర్గాల్లో అగ్గి రాజేశాయి. అంతేకాదు.. గతంలో ఎన్నికల ఖర్చుల కోసం భార్య పుస్తెలు అమ్ముకున్నానని చెప్పుకున్న బండి సంజయ్ ఇప్పుడు వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో చెప్పాలని కూడా కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ వ్యాఖ్యల తర్వాత పరిస్థితి ఒక్కసారిగా అదుపుతప్పింది. కరీంనగర్‌లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. కౌశిక్ రెడ్డి అక్కడ మీడియా సమావేశం నిర్వహిస్తున్న సమయంలోనే భారీ సంఖ్యలో చేరుకున్న బీజేపీ కార్యకర్తలు కార్యాలయాన్ని ముట్టడించినట్లు సమాచారం. అక్కడ నిలిపి ఉన్న కార్లపై కర్రలు, రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేసినట్లు బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను కూడా ధ్వంసం చేశారనే సమాచారం వెలువడింది. "బండి సంజయ్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలి" అంటూ బీజేపీ శ్రేణులు ఆగ్రహావేశాలతో నినాదాలు చేశారు. ఘటన తీవ్రరూపం దాల్చడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఇరువర్గాలను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించే సమయంలో తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి మరింత విషమించకుండా పోలీసులు లాఠీచార్జ్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలు అయినట్లు తెలుస్తోంది. అనంతరం గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, అదనపు పోలీస్ బలగాలను మోహరించారు. కరీంనగర్ పట్టణంలో హై అలర్ట్ ప్రకటించి, అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా బండి సంజయ్ సిరిసిల్ల పర్యటన కూడా ఉద్రిక్తతలకు దారితీసింది. ఆయన పర్యటనను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించగా.. పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిరిసిల్లలో కూడా భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాల్సి వచ్చింది. బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు రోడ్లపైకి రావడంతో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఈ మొత్తం వ్యవహారంపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ మండిపడుతుండగా.. కేంద్ర మంత్రిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు కౌశిక్ రెడ్డి మాత్రం తనపై హత్యాయత్నం జరిగిందని, బండి సంజయ్‌తో పాటు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ దాడుల వెనుక ఉన్నారని సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం డ్రగ్స్ ఆరోపణల చుట్టూ తిరుగుతున్న ఈ రాజకీయ యుద్ధం తెలంగాణ రాజకీయాలను మరింత వేడెక్కిస్తోంది. మాటల దాడులు ఇప్పుడు భౌతిక ఘర్షణలకు దారితీయడం ఆందోళన కలిగిస్తోంది. రాజకీయ నాయకులు తమ భాషను నియంత్రించుకోకపోతే పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కరీంనగర్‌లో కొనసాగుతున్న ఈ రాజకీయ రచ్చ ఇకపై ఎలాంటి మలుపులు తిరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

### 13 మందిపై కేసు

**కరీంనగర్, మే 7:** నగరంలోని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జి రాజు ఫిర్యాదు మేరకు ఈ దాడికి పాల్పడినట్లు భావిస్తున్న 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించి, వారిపై బీఎన్ఎస్ 189, 191(3), 329(4), 324(4), 292, 351(2) ఆర్/డబ్ల్యూ 190 సహా పీడీ యాక్ట్ కింద పోలీసులు కేసు కట్టారు.



## కొండా సురేఖ వ్యాఖ్యలు అభ్యంతరకరం

### ఎండోమెంట్ మంత్రిగా ఇలానేనా వ్యాఖ్యానించేది

### మండిపడ్డ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్, మే 7:** జై శ్రీ రామ్ అంటే పై నుంచి పైసలు పడతాయా అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ మంత్రి అంటే దేవుడికి మినిస్టర్‌లాగా ఉండాలని.. కానీ కొండా సురేఖ ఏ శాఖకు మంత్రి? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం హైదరాబాద్ లో రాజాసింగ్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో ఏబీవీపీలో ఉన్నప్పుడు జై శ్రీరాం అన్నారని ప్రస్తావించారు. మరి ఇప్పుడు తన మంత్రికి జై శ్రీరాం గురించి నేర్పించలేదా..? అని నిలదీశారు. జై శ్రీరాం అంటే కొండంత బలం వస్తోందని...కానీ అనుచితంగా మాట్లాడితే మంత్రి పదవి పోతుందని ఆమెకు చెప్పాలని అన్నారు. తెలంగాణలో దేవుడి భూముల అమ్మకాలు, కబ్జాలు ఎలా జరుగుతున్నాయో చూస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కొండా సురేఖ ఎలాంటి చర్యలు చేపట్టారు? అని రాజాసింగ్ ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో దేవుడి భూములను ఎంఐఎం నేతలు కబ్జా చేశారని ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు వారితో కుమ్మక్కై కమిషన్లు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి దేవాలయాల అభివృద్ధి మీద ధ్యాస లేదని ఆగ్రహించారు. ఎంఐఎం నేతలిచ్చే కమిషన్ల మీదనే ఈ మంత్రికి ధ్యాస ఉందని ఎద్దేవా చేశారు. రాముడి నామాన్ని ఎదిరించడానికి సాహసించేవారు.. ఎవరైనా గాల్లో కొట్టుకుపోతారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, దయచేసి మీ దేవాదాయ శాఖ మంత్రిని పిలిపించి రాజీనామా చేయించాలని హితవు పలికారు. లేకపోతే మీరు కూడా కేసీఆర్ లాగా మునిగిపోతారని రాజాసింగ్ విమర్శించారు.

## పదేండ్ల బీఆర్ఎస్‌కన్నా.. రెండేండ్ల కాంగ్రెస్ బెటర్

- 21 వేల కోట్లతో రుణమాఫీ చేశాం.. మాట్లాడే నైతిక హక్కు మీకెక్కడిది?
- మా రెండేళ్ల పాలన.. మీ పదేళ్ల విధ్వంసానికి సమాధానం!
- బీఆర్ఎస్ అహంకారాన్ని రైతులు మర్చిపోలేదు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హనుమకొండ, మే 7:** "బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులను అరిగోస పెడితే.. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే రైతు పక్షపాతి అని నిరూపించుకుంది" అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గర్జించారు. హనుమకొండలో జరిగిన రాష్ట్రస్థాయి రైతు మేళాలో ఆయన తనదైన శైలిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు. వ్యాఖ్యానిస్తూ.. "రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో మాట్లాడుతున్న మాటలు చూస్తుంటే రైతులు నవ్వుకుంటున్నారు. కేసీఆర్ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీకే ఐదేళ్లు తీసుకున్నారు. మీరు ఇచ్చింది వడ్డీలకు కూడా సరిపోలేదు. కానీ మేము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ చేశాం. రైతుల ఖాతాల్లో రూ. 21 వేల కోట్లు జమ చేసిన ఘనత మాది. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు అసలు బీఆర్ఎస్‌కు ఉందా?" అని మంత్రి నిలదీశారు. గత ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ.. "కాకతీయుల గడ్డపై నిలబడి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలపై చౌకబారు విమర్శలు చేస్తే ప్రజలు సహించరు. మీ అవినీతిని, అహంకారాన్ని రైతులు ఇంకా మర్చిపోలేదు. యుద్ధం వల్ల యూరియా కొరత ఏర్పడినా, మన రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణే. ఒక్క రైతుబంధు ఇచ్చి మిగతా పథకాలన్నీ ఎగ్గొట్టిన చరిత్ర మీది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతుల కోసం రూ. లక్ష కోట్లు ఖర్చు చేసేందుకు వెనకడుగు వేయని ప్రభుత్వం మాది" అని తుమ్మల స్పష్టం చేశారు. రైతులకు దిశానిర్దేశం చేస్తూ.. "రసాయన ఎరువులతో వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారుతోంది. అన్నదాతలు సేంద్రియ సాగు దిశగా అడుగులు వేయాలి. కేవలం వరికే పరిమితం కాకుండా పంట మార్పిడి చేయండి. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగుపై దృష్టి పెడితే లాభాలు పెరుగుతాయి. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలులో జాప్యం జరగకుండా చూడాలని వేదికపై నుండే కలెక్టర్లను ఆదేశిస్తున్నా. రైతులకు అప్పులు తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణను ముందంజలో ఉంచుతాం" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు.

## ఫార్మా సిటీ రైతుల పక్షాన పోరాడుతాం

### బషీర్‌బాగ్ అఖిలపక్ష సమావేశంలో కవిత హెచ్చరిక

### భూసేకరణ వెంటనే నిలిపివేయాలని డిమాండ్


### రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం



**హైదరాబాద్, మే 7 :** ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములను వెంటనే రైతులకు తిరిగి ఇవ్వాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఫార్మా సిటీ రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో "ఫార్మా సిటీలో ఏం జరుగుతోంది" అంశంపై నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఫార్మా సిటీ భూసేకరణ కోసం తీసుకొచ్చిన జీవో 31ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల అంగీకారం లేకుండానే భూములు సేకరించారని ఆరోపించారు. ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ పేర్లతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోబోమని హెచ్చరించారు. గత ప్రభుత్వం ఫార్మా సిటీ విషయంలో అసత్యాలు చెప్పిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. కోర్టులో ఒక విధంగా, ప్రజల ముందు మరో విధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ రక్షణ సేన ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని కవిత మండిపడ్డారు. బుల్లెట్ ట్రైన్, డేటా సెంటర్లు, భారీ పెట్టుబడుల పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. డేటా సెంటర్ల వల్ల కాలుష్యం, శబ్ద కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఎకరాకు ఇచ్చే పరిహారం రైతుల భవిష్యత్తుకు సరిపోదని కవిత అన్నారు. రైతుల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధి పేరుతో గ్రామీణ ప్రాంతాలను నష్టపరిచే ప్రయత్నాలు ఆపాలని డిమాండ్ చేశారు. రైతుల పంట కొనుగోళ్ల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని కవిత ఆరోపించారు. భవిష్యత్తులో పంట కొనుగోళ్లు ఎత్తివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## జ్యూవెలరీ దోపిడీపై సీఎం సీరియస్!

- నిందితుల ఆచూకీపై పోలీసులకు కీలక ఆదేశాలు
- 70 గంటలు గడిచినా దొరకని దొంగల జాడ
- ఓఎల్ఎక్స్ బైక్ నెంబర్ ప్లేట్లతో ముఠా మాయాజాలం
- బ్యాగుపై 'నందుర్బార్' క్లూతో మహారాష్ట్ర వైపు చూపు
- ధర్మపురి లాడ్జిలో ఆరుగురు సభ్యుల మూడు రోజుల బస
- సుభోధి గ్యాంగ్ పనేనా?
- రాష్ట్ర సరిహద్దుల్లో గాలింపు
- 16 బృందాలు.. 100 మంది పోలీసుల ముమ్మర వేట
- బందోబస్తుపై వ్యాపారుల ఆందోళన





**హైదరాబాద్, మే 7 :** కరీంనగర్‌లో పట్టపగలే గన్‌పాయింట్ వద్ద జరిగిన పీఎంజే జ్యువెలరీ దోపిడీ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అయితే ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించినట్లు తెలిసింది. పట్టపగలు అంతటి దోపిడీ జరిగి, నిందితులు రాష్ట్ర సరిహద్దులు ఎలా దాటగలిగారని పోలీసు ఉన్నతాధికారులను ప్రశ్నించినట్లు సమాచారం. తక్షణమే నిందితులను అరెస్ట్ చేసి, దోచుకెళ్లిన రెండు కోట్ల విలువైన సొత్తును రికవరీ చేయాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్లు పోలీసువర్గాల్లో చర్చ జరుగుతున్నది.

### అత్యంత చాకచక్యంగా నిందితుల ప్లాన్

పోలీసు విచారణలో నిందితులు అత్యంత పక్కా ప్లాన్‌తో దోపిడీకి పాల్పడినట్లు తేలింది. పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు వీరు 'ఓఎల్ఎక్స్' యాప్‌ను వాడుకున్నారు. ఒక వ్యక్తి అమ్మకానికి పెట్టిన బైక్ నెంబర్ ప్లేట్‌ను సేకరించి, దోపిడీకి వాడిన బైక్‌కు తగిలించినట్లు గుర్తించారు. ఘటనా స్థలంలో నిందితులు వదిలేసిన బ్యాగుపై "ఐ లవ్ నందుర్బార్" అని రాసి ఉండటంతో, ఈ ముఠాకు మహారాష్ట్రలోని నందుర్బార్ ప్రాంతంతో సంబంధం ఉండొచ్చని పోలీసులు గట్టిగా అనుమానిస్తున్నారు.

### ధర్మపురి లాడ్జిలో కుట్ర.. ఆరుగురు సభ్యుల ముఠా

దోపిడీలో పాల్గొన్నది ఐదుగురు కాదు, ఆరుగురు అని సాక్షుల ద్వారా స్పష్టమవుతోంది. వీరంతా ధర్మపురిలోని 'విజయలక్ష్మి' ప్రైవేటు లాడ్జిలో మూడు రోజుల పాటు బస చేసి రెక్కీ నిర్వహించినట్లు సమాచారం. మొదట నలుగురు, ఆ తర్వాత ఒకరు, సాయంత్రం మరొకరు చొప్పున విడతల వారీగా లాడ్జికి చేరుకున్నారు. ఈ దోపిడీ 'సుభోధి గ్యాంగ్' పనే అయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు. దోపిడీ అనంతరం వీరు ధర్మపురి సమీపంలో పల్సర్ బైక్‌ను వదిలివేసి పారిపోయారు.

### పోలీసులకు సవాల్‌గా మారిన 'ట్రేసింగ్'

ప్రస్తుతం 16 ప్రత్యేక బృందాలకు చెందిన దాదాపు 100 మంది పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా రికార్డులను జల్లెడ పడుతున్నప్పటికీ, నిందితులు వదిలిన తప్పుడు క్లూల వల్ల దర్యాప్తుకు ఆటంకం కలుగుతోంది. నగరంలో సిసి కెమెరాలు, నిరంతర నిఘా ఉన్నప్పటికీ నాలుగు రోజులు గడిచినా నిందితుల జాడ లభించకపోవడం పోలీస్ శాఖకు తలనొప్పిగా మారింది. మరోవైపు, ఈ ఘటనతో కరీంనగర్ వ్యాపార వర్గాల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## పొన్నంకు నితిన్ గడ్కరీ ప్రశంసలు



**న్యూఢిల్లీ, మే 7:** తెలంగాణ రవాణా శాఖ పనితీరును కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కేంద్రమంత్రి అభినందనలు తెలిపారు. మంత్రి పొన్న ప్రభాకర్‌ని ప్రశంసిస్తూ నితిన్ గడ్గరీ గురువారం లేఖ రాశారు. చెక్‌పోస్టుల రద్దు నిర్ణయంపై ప్రశంసలు కురిపించారు. వాహన్ సమీకరణపై కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లను ప్రశంసించారు. రోడ్డు భద్రత చర్యల్లో తెలంగాణ ముందంజలో ఉందని కొనియాడారు. డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణపై ప్రశంసలు కురిపించారు. ప్రజా అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.



సంపాదకీయం

# తమిళ రాజకీయం అనిశ్చితికి నిలయం!

**రాజ్యాంగ విచక్షణాధికారాలకు పరీక్షా సమయం**

**తమిళనాడు రాజకీయ చదరంగం: గవర్నర్ నిర్ణయంపైనే సర్వం!**

**తమిళనాడు రాజకీయ యవనికపై ప్రస్తుతం ఆవిష్కృతమవుతున్న పరిణామాలు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాకుండా, భారత రాజ్యాంగ వ్యవస్థలోని మౌలిక సూత్రాలను, గవర్నర్ విచక్షణాధికారాల పరిధిని పునఃసమీక్షించుకోవాల్సిన ఆవశ్యకతను దేశవ్యాప్తంగా గుర్తు చేస్తున్నాయి. సుమారు ఐదు దశాబ్దాల పాటు ద్రావిడ రాజకీయ దిగ్గజాల నీడలో సాగిన తమిళనాడు, నేడు ఒక అనిశ్చిత రాజకీయ సంధి కాలంలో నిలిచింది. 234 స్థానాలున్న అసెంబ్లీలో త్రిశంకు స్వర్గం ఏర్పడటం ఒక ఎత్తయితే, అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే (తమిళ వెట్రి కళగం) పట్ల గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ అవలంబిస్తున్న వైఖరి మరో రాజకీయ ప్రకంపనకు వేదికైంది.**

## మారిన సమీకరణాలు - విజయ్ జైత్రయాత్ర

చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే, 1967లో అన్నాదురై నేతృత్వంలో డీఎంకే ప్రస్థానం ప్రారంభమైన నాటి నుండి తమిళ రాజకీయాలు భావోద్వేగాలకూ, ద్రావిడ అస్తిత్వానికీ ప్రతీకలుగా నిలిచాయి. కరుణానిధి, ఎంజీఆర్, జయలలిత వంటి మేరునగ సమానమైన నాయకుల నిష్క్రమణ తర్వాత ఏర్పడిన రాజకీయ శూన్యతను భర్తీ చేసే క్రమంలో దళపతి విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ, యువతను ఆకర్షించి ఏకంగా 108 స్థానాలను కైవసం చేసుకోవడం విశ్లేషకులను సైతం విస్మయానికి గురిచేసింది. డీఎంకే 79, అన్నాడీఎంకే 34 స్థానాల గణాంకాలను చూస్తే, ఓటర్ల తీర్పు ఏ ఒక్కరికీ స్పష్టమైన అధికారాన్ని కట్టబెట్టలేదు. మేజిక్ ఫిగర్ 118కి, టీవీకే సాధించిన 108కి మధ్య ఉన్న అంతరం ఇప్పుడు రాజ్యాంగ సంక్షోభానికి కేంద్ర బిందువైంది. కాంగ్రెస్ మద్దతుతో విజయ్ బలం 113కు చేరినా, గీత దాటడానికి కావాల్సిన మరో 5 సీట్లపైనే సస్పెన్స్ కొనసాగుతోంది.

## రాజ్యాంగం వర్సెస్ విచక్షణాధికారం

గవర్నర్ వ్యవహారశైలిపై జరుగుతున్న చర్చలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 అత్యంత కీలకం. అతిపెద్ద పార్టీగా నిలిచిన విజయ్‌ను ఆహ్వానించడానికి ముందే 118 మంది ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన జాబితాను సమర్పించాలని గవర్నర్ షరతు విధించడంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. గుర్రపు వ్యాపారానికి (ఎశీతీంవ్‌-తీఘఎఱఅస్త్ర) ఆస్కారం ఉండకూడదనేది గవర్నర్ వాదన అయితే, 1996లో అటల్ బిహారీ వాజపేయిని అతిపెద్ద పార్టీ నాయకుడిగా ఆహ్వానించిన ప్రజాస్వామ్య సంప్రదాయాలను విస్మరించకూడదని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. 1994 నాటి ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినట్లు.. మెజారిటీ ఉందో లేదో తేల్చాల్సింది రాజ్‌భవన్‌లోని మూసి ఉన్న గదుల్లో కాదు, శాసనసభ వేదికపైనే.

## చరిత్ర పునరావృతమవుతుందా?

గతంలో 2018 కర్ణాటక ఎన్నికల తర్వాత యడ్యూరప్పకు అవకాశం ఇవ్వడం, గోవా, మణిపూర్‌లలో అతిపెద్ద పార్టీని కాదని కూటములకు ప్రాధాన్యతనివ్వడం వంటి ఉదంతాలు గవర్నర్ వ్యవస్థ నిష్పాక్షికతపై నీలినీడలు కప్పాయి. గవర్నర్ వ్యవస్థ అనేది కేంద్రంలోని అధికార పార్టీకి ఏజెంట్‌గా కాకుండా, రాజ్యాంగ రక్షకుడిగా వ్యవహరించాలని సర్కారియా కమిషన్ గతంలోనే నొక్కి చెప్పింది. పుంచి కమిషన్ మార్గదర్శకాల ప్రకారం.. ఎన్నికల ముందు కూటమి లేనప్పుడు, రెండో ప్రాధాన్యతగా అతిపెద్ద పార్టీకి (రాఱఅస్త్రశ్రీవ ఘుతీస్త్రవర్‌ ఘుతీఎ) అవకాశం ఇవ్వాలి. కానీ తమిళనాడులో గవర్నర్ 'స్థిరత్వం' అనే సాకుతో నిర్ణయాన్ని జాప్యం చేయడం ఇతర పార్టీలకు చక్రం తిప్పే సమయాన్ని ఇవ్వడమే అవుతుందనే ఆందోళన నెలకొంది.

**సమాఖ్య వ్యవస్థలో గవర్నర్ పాత్ర ఒక సమతుల్యకర్తగా ఉండాలి. తమిళనాడు ప్రజలు ఎప్పుడూ స్వతంత్ర భావజాలంతో వ్యవహరిస్తారు, కేంద్రం నియమించిన గవర్నర్లు రాష్ట్ర రాజకీయాల్లో జోక్యం చేసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తారు. ఒకవేళ టీవీకే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే, సుప్రీంకోర్టు తక్షణమే బలపరీక్ష (ఖీశ్రీశీతీ ఎవర్‌) నిర్వహించాలని ఆదేశించే అవకాశం మెండుగా ఉంది. ఏది ఏమైనప్పటికీ, తమిళనాడు రాజకీయ చరిత్రలో ఈ ఎన్నికలు ఒక నూతన అధ్యాయాన్ని లిఖించాయి. అధికారం ఎవరికి దక్కినా, ఈ హంగ్ అసెంబ్లీ మరియు గవర్నర్ వ్యవహార శైలిపై జరుగుతున్న చర్చ భవిష్యత్తులో భారత రాజ్యాంగ విచక్షణాధికారాల పరిధిని నిర్దేశించే ఒక మైలురాయిగా మిగిలిపోతుంది.**




# తమిళనాటలో కొనసాగుతున్న ఉత్కంఠ

- గవర్నర్‌తో మరోమారు విజయ్ భేటీ
- మెజార్టీకి అవసరమైన మద్దతు లేఖలు కోరిన గవర్నర్
- టీవీకే పార్టీకి అధికారం దక్కడంపై తొలగని అనిశ్చితి



**చెన్నై, మే 7:** తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మరే ఇతర పార్టీని ఆహ్వానించబోమని విజయ్‌కు గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వీరి భేటీ జరిగింది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం గవర్నర్‌తో టీవీకే చీఫ్ భేటీ కాగా.. సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 118 మంది సభ్యులు సమకూరిన అనంతరం రావాలని సూచించినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని వీసీకే గవర్నర్‌ను కోరింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించే అవకాశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ సానుకూలంగా స్పందించినా, ఇంకా అధికారికంగా చెప్పలేదు. టీవీకేకు తొలుత అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాన్ని డీఎంకే కూడా వ్యక్తం చేసింది. ప్రొటోకాల్ ప్రకారం తమిళనాడు ముఖ్యమంత్రికి అందించే పోలీసు కాన్వాయ్‌ను విజయ్ నిరాకరించారు. ప్రమాణస్వీకారానికి ముందే ఆ ఏర్పాటు తనకు వద్దని విజయ్ చెప్పినట్లు టీవీకే వెల్లడించింది. తమిళనాడులో టీవీకే నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధం నెలకొనడంతో ఆయన కాన్వాయ్‌ను వెనక్కి తీసుకున్నారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. గురువారం పార్టీ నుంచి వచ్చిన స్పందనను పోలీసు అధికారులు కూడా ధ్రువీకరించారు. తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం ప్రొటోకాల్ ప్రకారం అందించిన సీఎం కాన్వాయ్ వాహనాలను విజయ్ తిరిగి ఇచ్చేశారని, తాము ఉపసంహరించుకోలేదని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. అలాగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. మే 4న ఫలితాల తర్వాత నాలుగు కాన్వాయ్ వాహనాలను పోలీసు శాఖ అందించింది. అలాగే ఆయన ఇంటి వద్ద కూడా భద్రతను పెంచింది. కాగా.. గవర్నర్ వద్దకు వెళ్లేటప్పుడు విజయ్ ప్రభుత్వ వాహనాన్ని వినియోగించలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# గవర్నర్ తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం

**నేడు లోక్‌భవన్ ముట్టడికి నిర్ణయం**

**రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు**



**చెన్నై, మే 7:** తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు అంశం ఇప్పుడు రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తోంది. అత్యధిక స్థానాలు సాధించిన టివికె అధినేత విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించడంలో గవర్నర్ ఆలస్యం చేస్తుండటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టబోతోంది. గవర్నర్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నేడురాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ గవర్నర్ నిర్ణయాన్ని నిరసిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నేడు చెన్నైలోని గవర్నర్ అధికారిక నివాసం లోక్‌భవన్‌ను ముట్టడించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చింది. కేవలం చెన్నైలోనే కాకుండా, రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో భారీ ఎత్తున ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రజలు ఇచ్చిన తీర్పును గవర్నర్ కాలరాస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ ఈ నిరసనలకు శ్రీకారం చుట్టింది. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ తీరు కేవలం కాలయాపన చేయడమే నని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా ఉన్న టివికెకి, కాంగ్రెస్ (5 సీట్లు) వామపక్షాల మద్దతు కలిపితే మెజారిటీకి చేరువలో ఉన్నామని, ఈ తరుణంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపిస్తున్నారు. 'ప్రజలు మార్పును కోరుకున్నారు, కానీ గవర్నర్ మాత్రం ఢిల్లీ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు' అని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పిలుపుతో తమిళనాడులో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే టివికె కార్యకర్తలు ఆందోళనలో ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ కూడా తోడవడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఎం, సీపీఐ పార్టీలు కూడా ఈ ఆందోళనలకు మద్దతు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అతిపెద్ద పార్టీగా ఉన్న టీవీకే అధినేత విజయ్‌ను వెంటనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించాలని కాంగ్రెస్, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. గవర్నర్ వ్యవస్థను ఉపయోగించుకుని బీజేపీ రాష్ట్రంలో అస్థిరత సృష్టించాలని చూస్తోందని.. అందుకోసమే, నేటి ఉదయం నుంచే తమిళనాడులోని అన్ని ప్రధాన పట్టణాల్లో కాంగ్రెస్ శ్రేణులు రోడ్ల మీదకు రానున్నాయని కాంగ్రెస్ ప్రకటించింది.

# ఖైదీతో ప్రేమ.. ఖాకీతో పెళ్లి!

- మాజీ నేరస్తుడిని పెళ్లాడిన లేడీ డిప్యూటీ జైలర్
- మధ్యప్రదేశ్‌లో ఆసక్తికర ఉదంతం
- మతాలు వేరైనా, హోదాలు అడ్డువచ్చినా ఒక్కటైన జంట
- వేదమంత్రాల సాక్షిగా వివాహం



**సత్నా (మధ్యప్రదేశ్):** ప్రేమకు మతాలు, హోదాలు, అంతరాలు అడ్డుకావని మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక జంట నిరూపించింది. ఖైదీలను క్రమశిక్షణలో పెట్టాల్సిన ఓ జైలు అధికారిణి, తన వద్దే శిక్ష అనుభవించిన ఒక మాజీ ఖైదీతో ప్రేమలో పడి, అగ్నిసాక్షిగా అతడిని పెళ్లాడింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ 'ప్రేమ కథ' వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లోని సత్నా కేంద్ర కారాగారంలో ఫిరోజా ఖాతూన్ సహాయ జైలు అధికారి (డిప్యూటీ జైలర్)గా విధులు నిర్వర్తిస్తున్నారు. అదే జైలులో ధర్మేంద్ర అనే వ్యక్తి 2007లో జరిగిన ఒక హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తూ ఉండేవాడు. శిక్షా కాలంలో ధర్మేంద్ర ప్రవర్తనలో వచ్చిన సానుకూల మార్పు ఫిరోజాను ఆకర్శించింది. అది కాస్తా పరిచయానికి, ఆపై గాఢమైన ప్రేమకు దారితీసింది. ఇద్దరి మతాలు వేరు కావడం, పైగా ఒకరు అధికారి.. మరొకరు ఖైదీ కావడంతో వీరి ప్రేమాయణం అనేక సవాళ్లను ఎదుర్కొంది. ముస్లిం మతానికి చెందిన ఫిరోజా ప్రేమను ఆమె కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. అయితే, సమాజం కంటే తన ప్రేమే మిన్న అని భావించిన ఆమె, ధర్మేంద్రను పెళ్లాడాలని నిశ్చయించుకుంది. ధర్మేంద్ర జైలు నుంచి విడుదలైన తర్వాత, వారిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఛతర్‌పూర్ జిల్లాలోని లవ్‌కుష్ నగర్‌లో హిందూ సంప్రదాయాల ప్రకారం వేద మంత్రాల సాక్షిగా వీరి వివాహం అట్టహాసంగా జరిగింది. వీహెచ్‌పీ నేతలు ఈ వేడుకకు హాజరై దగ్గరుండి వివాహం జరిపించడం విశేషం.

## మత సామరస్యానికి ప్రతీక

ఒకప్పుడు నేరస్తుడిగా ముద్రపడి జైలు గోడల మధ్య కాలం గడిపిన వ్యక్తి, ఇప్పుడు ఏకంగా ఒక పోలీస్ అధికారిణికి భర్తగా కొత్త జీవితాన్ని ప్రారంభించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. మత సామరస్యానికి, స్వచ్ఛమైన ప్రేమకు నిదర్శనంగా నిలిచిన ఈ జంట ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతున్నాయి. "మనసులు కలిస్తే హోదాలు కేవలం అంకెలే" అని నెటిజన్లు ఈ జంటను అభినందిస్తున్నారు.






# 'ఆపరేషన్ సిందూర్'కు ఏడాది

**ఉగ్రవాదానికి గట్టి గుణపాఠం!**

**మన సైనిక పరాక్రమానికి నిదర్శనం**

**ప్రధాని మోదీ భావోద్వేగ పోస్ట్**

**న్యూఢిల్లీ, మే 7:** భారత గడ్డపై కన్నువేసిన ఉగ్రమూకల వెన్నులో వణుకు పుట్టించిన 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి నేటికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ మన సైన్యం శౌర్య పరాక్రమాలను కొనియాడారు. ఉగ్రవాదంపై భారత్ అవలంబిస్తున్న 'జీరో టాలరెన్స్' విధానానికి, దేశ భద్రత పట్ల మనకున్న అచంచల నిబద్ధతకు ఈ ఆపరేషన్ ఒక నిలువుటద్దమని పునరుద్ఘాటించారు. ఏడాది క్రితం పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో అమాయక భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ఆ దుశ్చర్యకు పాల్పడిన ఉగ్రమూకలను ఏరివేసేందుకు భారత సాయుధ దళాలు అత్యంత రహస్యంగా, కచ్చితత్వంతో 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టాయి. రక్షణ రంగంలో మనం సాధించిన స్వావలంబన (ఆత్మనిర్భరత) దేశ భద్రతకు ఎంతటి అదనపు బలాన్ని చేకూర్చిందో ఈ విజయం ద్వారా స్పష్టమైందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఆపరేషన్ సిందూర్' విజయానికి గుర్తుగా కేంద్ర ప్రభుత్వం ఒక నూతన లోగోను ఆవిష్కరించింది. ఈ లోగో పట్ల దేశవ్యాప్తంగా అద్భుత స్పందన లభిస్తోంది. స్వయంగా ప్రధానమంత్రి మోదీతో పాటు, కేంద్ర మంత్రులు, పలువురు ప్రముఖులు తమ సోషల్ మీడియా ఖాతాల ప్రొఫైల్ పిక్చర్స్ (ఋూ)గా ఈ నూతన లోగోను పెట్టుకుని సైనికులకు సంఘీభావం ప్రకటించారు. దేశ భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ప్రధాని స్పష్టం చేశారు. ఉగ్రవాదులతో పాటు వారికి వెన్నుదన్నుగా నిలిచే శక్తులపై కూడా భారత్ ఉక్కుపాదం మోపుతూనే ఉంటుందని ఆయన హెచ్చరించారు. భారత సైన్యం యొక్క సంసిద్ధత, సమర్థతను చాటిచెప్పిన 'సిందూర్'.. భవిష్యత్తులో మన దేశంపై దాడి చేయాలనుకునే శత్రువులకు ఒక గట్టి హెచ్చరిక అని రక్షణ రంగ విశ్లేషకులు భావిస్తున్నారు.




# ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా?

## లోకేశ్ ఆసక్తికర పోస్ట్

## సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో

**అమరావతి, మే 7:** సోషల్ మీడియా ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. 'ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?' అంటూ ఓ వీడియోను పోస్ట్ చేశారు. వీడియోను పోస్ట్ చేసిన లోకేశ్.. అందులో నీట్‌గా టక్ వేసుకుని, ట్రెండీ కళ్లజోడు పెట్టుకుని.. న్యూ లుక్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్(బు÷-లలెట్) డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మంత్రి లోకేశ్ లుక్‌ను పరిశీలించిన నెటిజన్లు ఏపీకి ఎవరు వస్తున్నారో కనిపెట్టేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నట్లు అంచనా వేశారు. బుధవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదముద్ర వేసింది. అందులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ. 2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీకి రాబోతోందంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

# లడ్డూ కల్తీపై యాక్షన్ ప్లాన్

## ఏకసభ్య కమిషన్ నివేదికపై నివేదిక ఇవ్వాలని సీఎస్ ఉత్తర్వులు



**అమరావతి, మే 7 :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ నివేదికపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ జీవో నంబర్ 900ను జారీ చేశారు. ఏకసభ్య కమిషన్ నివేదికలో బయటపడిన అంశాలు, సిఫార్సులను వివరంగా అధ్యయనం చేయాలని ఆదేశించింది. పాలనాపరంగా అధికారులపై తీసుకోవాల్సిన క్రమశిక్షణ చర్యలు, న్యాయపరంగా ముందుకు వెళ్లాల్సిన అంశాలపై సూచనలు చేయాలని కమిటీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏకసభ్య కమిషన్ నివేదికలోని నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయాల్సిన అంశాలను సూచించాలని ప్రభుత్వం తెలిపింది. ఈ సిఫార్సులను అమలు చేసేందుకు తగిన పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కమిటీ సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కమిటీ తన నివేదికను వారం రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించాలని జీవోలో స్పష్టంగా సూచించింది.

# పిఠాపురం టీడీపీలో మార్పులు

## టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా వర్మకు ఉద్వాసన

**అమరావతి, మే 7 :** పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బాధ్యతల్లో ఆ పార్టీ హై కమాండ్ మార్పు చేసింది. ప్రస్తుత ఇన్‌చార్జ్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మను ఆ బాధ్యతల నుంచి తప్పిస్తూ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. త్వరలో నియోజకవర్గ పార్టీ వ్యవహారాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపింది. ఈ కమిటీ నియామకంపై కసరత్తును టీడీపీ హై కమాండ్ ప్రారంభించింది. వీలైనంత త్వరగా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు అధిష్ఠానం స్పష్టం చేసింది. ఈ విషయంపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. పలురకాల సమీకరణాలతో టీడీపీలో మార్పులు జరుగుతుంటాయని చెప్పుకొచ్చారు. చివరగా పార్టీ బాగుండేలా హై కమాండ్ చూడాలని అన్నారు. మంత్రి నారా లోకేశ్ తనతో మాట్లాడిన తర్వాతే పిఠాపురం టీడీపీలో నూతన కమిటీ ఏర్పాటును నిర్ణయించారని తెలిపారు. టీడీపీలో నాయకులే ఇక్కడ నిర్వహణ చేస్తారని.. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను పూర్తిగా సహకరిస్తానని వర్మ స్పష్టం చేశారు.



# సంపద సృష్టితోనే అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి

దీంతో వారు డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. రూ. 1,30000 వేల కోట్లు అప్పులు చెల్లించకుండా ఉంచేశారని మండిపడ్డారు. ఏపీని పునఃనిర్మిస్తామని తాను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. రిఫార్మ్, ఇన్నోవేషన్, డెలివరీ అనేది చాలా ముఖ్యమని చెప్పుకొచ్చారు. అందరి సహకారంతో రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వచ్చిందని.. ఇది సమష్టి విజయమని ఉద్ఘాటించారు. ఈ అవార్డు తనకు బాధ్యతతో కూడినది అని.. నిజానికి ఇలాంటి అవార్డులు పాజిటివ్ మూడ్ క్రియేట్ చేస్తాయని వ్యాఖ్యానించారు. మీ అందరి సహకారంతోనే తనకు ఈ అవార్డు వచ్చిందని అన్నారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారని? ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారనే దానికి ఈ అవార్డు ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. మంత్రు లు, సీఎస్ మొదలుకుని... గ్రామస్థాయి అధికారి వరకు ప ని చేయడం వల్లే ఈ అవార్డు దక్కిందని పేర్కొన్నారు. రాయ ల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను ఏపీకి తీసుకురాగలిగామని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ వి ధానాలు తీసుకువచ్చామని చెప్పుకొచ్చారు. గ్రీన్‌ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ ఉందని వ్యాఖ్యా నించారు.



ఇప్పటివరకు రూ. 23లక్షల కోట్ల ఎంవోయూలు పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే జరిగిన ఎంవోయూల ద్వారా 24లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు. దేశంలోని అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయని వెల్లడించారు. వారానికో కంపెనీ తీసు కొస్తున్నామని.. రోజుకో శంకుస్థాపన చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు రెండు జిల్లాల నుంచి కొత్తగా కలెక్టర్‌లు వచ్చారని తెలిపారు. ఎన్నికల్లో ప్రజల మ్యాండేట్ నిన్న కూడా చూశామని... సరిగా పనిచేయకపోతే ప్రజలు ఆదరించరన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనారోగ్యం కారణంగా ఈ సమావేశానికి రాలేకపోయారని... తాము ఇద్దరం కలిసి ఇచ్చిన హామీలు నేరవేర్చాల్సి ఉంటుందని చెప్పారు. వైసీపీ హయాంలోని ఐదేళ్ల ఏపీలో ఏమాత్రం అభివృద్ధి లేకపోయినా ఇప్పుడు చాలా వరకూ ట్రాక్‌లో పెట్టగలిగామని అన్నారు. ఆర్థిక అసమానతలు పరిష్కరించి జీవన ప్రమాణాలు పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల కలయికే కూటమి ప్రభుత్వమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో డెలివరీ లీకేజిలు ఎక్కువగా ఉండేవని... ఇప్పుడు డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు వెళ్తున్నాయని వివరించారు. జగన్ హయాంలో ఏపీలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రోడ్ల అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. వివిధ పాలసీలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు కలెక్టర్ రిపోర్టు పంపేవారని.. అయితే వారు ఇప్పుడు పంపక్కరలేదని... తామే పంపిస్తామని అన్నారు. ప్రజాసమస్యలు అన్నింటిని పాజిటివ్‌గా పరిష్కరించాలని ఆదేశించారు. వ్యవస్థను మ్యానేజ్ చేయడానికి కాదని.. దాన్ని మార్చడానికి ఈ ప్రభుత్వం ఉ ందని తెలిపారు. డబ్బు లేదనేది నిజం కాదని... డబ్బును సృష్టించి పనులు చేయించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సదస్సులో మంత్రులు, సిఎస్ , డిజిపి తదితరు అధికారులు పాల్గొన్నారు.

# సమాచారశాఖ చురుకుగా పనిచేయాలి

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి : సీఎం చంద్రబాబు



**అమరావతి, మే 7:** ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ఎందుకు ఉ పయోగించుకోవడం లేదని సమాచార శాఖను చంద్రబాబు ప్రశ్నించారు. సమాచార పౌర సంబంధాల శాఖపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద ఐ అండ్ పీఆర్ వ్యవస్థ సరిగా పనిచేయకుండా కేవలం ఓ ఆభరణంలా తయారైందని సీరియస్ అయ్యారు. స్థానికంగా ఉండే ఇన్‌ఫ్లుయెన్సర్ల సాయంతో చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కొందరు అధికారుల పనితీరు అభివృద్ధిని అడ్డుకునేలా ఉండటం సరికాదని సీఎం చంద్రబాబు హితబోధ చేశారు. పోడు వ్యవసాయాన్ని అడ్డుకుంటామంటే అరకులో కాఫీ పంట ఉంటుందా..? అని నిలదీశారు. అధికారులు మారి అభివృద్ధికి ఊతం ఇవ్వాలని హితవు పలికారు. కొందరు అధికారుల సర్వీసులను ఎందుకు అమల్లోకి తీసుకోవడం లేదని నిలదీశారు. ఇది డబల్ ఎడ్జి వెపన్ అటు ఇటు వాడుతారని.. అలాంటప్పుడు వాటిని సరిగా ఎందుకు కౌంటర్ చేయట్లేదని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. కలెక్టర్‌ల మధ్య, జిల్లాకు జిల్లాకు మధ్య పోటీ ఉండాలని సీఎం సూచించారు. ఇన్నోవేటివ్ ఐడియాలు తీసుకువస్తే అధికారులను మెంటర్‌గా నియమిస్తామని చెప్పుకొచ్చారు. ఎంతవేగంగా పనులు చేస్తే అంతేవేగంగా ఫలితాలు వస్తాయని సూచించారు. ప్రతి ÷లులోని సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు. కలెక్టర్లు రిజల్ట్ ఓరియెంటేషన్‌తో పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# త్వరలో స్థానిక ఎన్నికల నిర్వహణ

## ఎల్‌నినోతో వర్షాభావ పరిస్థితులు

## అందుకు తగ్గట్లుగా వ్యవసాయ ప్లాన్ ఉండాలి

## స్వర్ణాంధ్ర విజన్ 10 సూత్రాలపై కలెక్టర్లకు బాబు సూచన

**అమరావతి, మే 7:** త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లతో అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 10 సూత్రాలపై కలెక్టర్ల సదస్సులో సీఎం సమీక్ష నిర్వహించారు. వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉందని, దీనికి తగ్గట్టు కలెక్టర్లు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాధార పంటలు, మెట్ట పంటలు, ఉద్యాన పంటలకు అనుగుణంగా నీటి ప్రణాళికలు చేసుకోవాల న్నారు. స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాల సేకరణ, స్వచ్ఛ రహదారుల శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించగలిగితే మరింత అభివృద్ధి సాధించగలమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రైలు మార్గం ద్వారా ప్రతి కిలోమీటరుకు రూ. 1.83 వ్యయం అవుతుంటే రహదారి మార్గంలో జరిగే రవాణాపై రూ. 3.40 ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. రవాణా వ్యయం గణనీయంగా తగ్గితేనే ఏపీకి గరిష్టంగా ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. పారిశ్రామిక పార్కులకు రోడ్, రైల్ కనెక్టివిటీ పెరగాలని తెలిపారు. రాష్ట్రానికి రూ. లక్ష కోట్లకు పైగా విలువైన 64 జాతీయ రహదారి ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు. రూ. 64 వేల కోట్ల విలువైన 624 రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. వీటితో పాటు రూ. 2 లక్షల కోట్ల ప్రాజెక్టులు డీపీఆర్ దశలో ఉన్నాయన్నారు. ఎక్స్‌ప్రెస్, లోకల్ ట్రైన్స్ లాంటి ప్రాజెక్టులు వస్తాయని, నాలుగు లేన్లతో రైల్వే మార్గాల విస్తరణ జరగబోతోందని వెల్లడించారు. ఆర్వోబీలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావాలని స్పష్టం చేశారు. లాజిస్టిక్స్ పార్కులు వస్తే పెద్ద ఎత్తున ఎకనామిక్ యాక్టివిటీ వస్తుందన్నారు.

# పెళ్లి విందులో 'ఫుడ్ పాయిజన్'

- 44 మందికి అస్వస్థత
- స్పందించిన మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే సత్యానందరావు

**అమలాపురం/కొత్తపేట, మే 7:** కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో జరిగిన ఒక వివాహ వేడుక తీవ్ర విషాదాన్ని నింపింది. పెళ్లి విందు ఆరగించిన భక్తులు, బంధువులు వరుసగా అస్వస్థతకు గురవ్వడంతో శుభకార్యం కాస్తా ఆసుపత్రి పాలైంది. కలుషిత ఆహారం (ఫుడ్ పాయిజన్) కారణంగా మొత్తం 44 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఒకేసారి ఇంతమంది అస్వస్థతకు గురవ్వడంతో వానపల్లిలో ఒక్కసారిగా కలకలం రేగింది. అస్వస్థతకు గురైన వారిలో 38 మందిని తక్షణమే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉన్న మరో ఆరుగురిని మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. వాంతులు, విరోచనాలతో బాధితులు ఆసుపత్రిలో చేరుతుండటంతో బెడ్లు నిండిపోయి





ఆందోళనకర పరిస్థితి నెలకొంది. బాధితుల్లో మహిళలు, చిన్నారులు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ.. మంత్రి ఆరా

ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆసుపత్రులకు చేరుకున్నారు. బాధితులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా ఈ ఘటనపై సీరియస్‌గా స్పందించారు. జిల్లా వైద్య అధికారులతో నేరుగా మాట్లాడి బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులందరికీ ఎటువంటి ప్రాణాపాయం లేదని, పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు మంత్రికి వివరించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని, అవసరమైతే మరిన్ని అదనపు వైద్య బృందాలను రంగంలోకి దించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న తరుణంలో విందు భోజనాల తయారీలో నాణ్యత పాటించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విందులో వడ్డించిన ఏ పదార్థం కలుషితమైందనే కోణంలో అధికారులు నమూనాలను సేకరించి విచారణ చేపట్టారు.

# మహానాడు కన్వీనర్‌గా లోకేశ్

**అమరావతి, మే 7:** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ వేదికగా టీడీపీ మహానాడు- 2026 ను నిర్వహించనున్నారు. ఈ మహానాడు నిర్వహణకు వివిధ కమిటీలను పార్టీ హైకమాండ్ నియమించింది. మొత్తం 21 కమిటీలను నియమించింది. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నియమించింది. ఈ మహానాడు మే 27న ప్రారంభమై.. 29వ తేదీతో ముగియనుంది. ఈ మహానాడు నిర్వహణ కోసం మే 6వ తేదీన ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటి రెండు రోజులు 20 వేల మంది డెలిగేట్స్ ఈ మహానాడుకు వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ ముగింపు సభకు దాదాపు ఏడు లక్షలకు పైగా కార్యకర్తలు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. 21 కమిటీల వివరాలు



# అభివృద్ధి పనుల్లో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

■ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**గుమ్మడిదల మే07( సమయం న్యూస్)** : గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన..

పటాన్చెరుగ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో హెట్రో పరిశ్రమ సౌజన్యంతో 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రిలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 33 లక్షల రూపాయలు నిర్మించి తలపెట్టిన అదనపు గదుల నిర్మాణ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం..ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన పరిశ్రమల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



# రైతుల గోస వినని రేవంత్ సర్కార్

## హరీశ్ రావు ఆగ్రహం

**చౌటుప్పల్ మే 07( సమయం న్యూస్).** : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. రోజుల తరబడి వడ్ల కుప్పల వద్దే రైతులు నిరీక్షిస్తున్నారని, తరుగు పేరుతో దోపిడీ జరుగుతోందని ఆయన ఆరోపించారు.నెల రోజులైనా వడ్లు కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని హరీశ్ రావు తెలిపారు. 44 డిగ్రీల ఎండలో రైతులు మార్కెట్లలో పడిగాపులు కాస్తుంటే ప్రభుత్వం ఏసీ గదుల్లో కూర్చొని అబద్ధాలు చెబుతోందని విమర్శించారు. మాయిశ్చర్ పరీక్ష, గన్నీ సంచులు, కాంటా, మిల్లులకు తరలింపు అన్నీ ఆలస్యమవుతున్నాయని అన్నారు."తరుగు పెడితే తోలు తీస్తా అన్న సీఎం ఇప్పుడు బస్తాకు 2 నుంచి 3 కిలోల కోత పెడుతుంటే ఏం చేస్తున్నారు?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. చౌటుప్పల్ మార్కెట్‌కు వచ్చి రైతుల గోస వినాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సవాల్ విసిరారు.రైతుబంధు, యూరియా, సాగునీరు, కరెంటు, ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రైతు భరోసా వారోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు.



అకాల వర్షాల హెచ్చరికల నేపథ్యంలో మార్కెట్లకు వెంటనే లారీలు, గన్నీ బ్యాగులు పంపాలని, మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రభుత్వ పథకాల మీద అవగహన అవసరం
- "సురక్షితమైన బాల్యం, సురక్షితమైన భవిష్యత్తు"
- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మీపతి గౌడ్





**నారాయణపేట, మే,07(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం లక్ష్మీపురం మరియు చిన్నజట్రం గ్రామలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరైన గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ "రైతు లేకపోతే దేశం లేదు" అంటారు. వ్యవసాయం అంటే కేవలం పంటలు పండించడం మాత్రమే కాదు, ఇది ఒక సంస్కృతి, జీవన విధానం. మనకు కావాల్సిన ఆహారాన్ని అందించేది వ్యవసాయమే. రైతులు తమ పంట పొలాల యొక్క భూసార పరీక్షలు చేయించుకొని, పంటల బీమా చేయించి, నష్టాలను అధిగమించవచ్చని తెలిపారు. నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకంటే నష్ట పరిహారం పొందే వెసలుబాటు ఉంటుందని చెప్పారు. బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, ఆడ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుండి మంచి రక్షణ మరియు విద్యావకాశాలు కల్పిస్తే, వారి భవిష్యత్తు (దేశ భవిష్యత్తు) సురక్షితంగా ఉంటుంది అని తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి భానుచందర్ (లక్ష్మీపురం గ్రామా పంచాయతీ సెక్రటరీ) మమత ( గ్రామా సర్పంచ్), సుజాత (చిన్నజట్రం గ్రామా పంచాయత్ సెక్రటరీ), జ్యోతి (గ్రామా సర్పంచ్) మరియు శ్యామప్ప (కానిస్టేబుల్) మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో రైతులకు అవగాహన

■ రాయికోడ్ డివిజన్ ఏడిఏ సత్యనారాయణ



**రాయికోడ్ సమయం న్యూస్ మే 07** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాయికోడ్ మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతులకు అవగాహన ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ్రావీ-ఖఖూఖవీ పథకం గురించి రైతులకు వివరించారు. PM-KUSUM (ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్తాన్ మహాభియాన్) పథకం కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం. ఈ పథకం ద్వారా రైతులకు సౌరశక్తి ఆధారిత వ్యవసాయ పంపుసెట్లు అందించబడతాయి.

దీని ప్రధాన ఉద్దేశ్యం రైతులకు తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించడం.

పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ పథకం ద్వారా రైతులు సౌరశక్తితో నడిచే పంపుసెట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకోవచ్చు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి అదనపు ఆదాయం పొందే అవకాశం కూడా ఉంటుంది.

రైతులకు విద్యుత్ ఖర్చులు తగ్గుతాయి
పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు లభిస్తుంది
నిరంతర విద్యుత్ సరఫరా అందుతుంది
డీజిల్ పంపుల వినియోగం తగ్గుతుంది
రైతుల ఆదాయం పెరుగుతుంది....

అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ స్ప్రేయర్ల వినియోగం పై అవగాహన కల్పించారు డ్రోన్ స్ప్రేయర్ల ద్వారా తక్కువ సమయంలో అధిక విస్తీర్ణంలో పిచికారీ చేయవచ్చ శ్రమ మరియు ఖర్చు తగ్గుతుంది పంటలపై సమర్థవంతమైన మందుల పిచికారీ సాధ్యమవుతుందని వివరించారు

ఈ కార్యక్రమంలో రాయికోడ్ డివిజన్ ఏడిఏ సత్యనారాయణ మండల వ్యవసాయ శాఖ అధికారి సారిక విద్యుత్ శాఖ సిబ్బంది, రాయికోడ్ మండల ఏఈఓ లు మరియు రైతులు పాల్గొన్నారు.



అదిలాబాద్ పట్టణానికి నూతనంగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్ గారు అదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష గారిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# తిరుమలపూర్‌లో చలివేంద్ర ప్రారంభం



ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు తిరుమలపూర్ గ్రామంలో చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు వేసవి కాలంలో ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగా జీవన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ అవినాష్ రెడ్డి, వార్డు సభ్యులు అజయ్, ప్రమోద్ కుమార్, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి అవసరం ఎక్కువగా ఉంటుందని, చలివేంద్రం ద్వారా ప్రయాణికులు మరియు గ్రామస్తులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని పేర్కొన్నారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా గ్రామంలో సేవాభావం మరియు సామాజిక బాధ్యతను ప్రతిబింబించేలా కార్యక్రమం నిర్వహించబడింది.

# భూభారతి' ద్వారా గిరిజన రైతు భూమి సమస్య పరిష్కారం

- కలెక్టర్ రాజర్షి షా చొరవ.



**అదిలాబాద్ మే07( సమయం న్యూస్) :** ఆదిలాబాదు జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్షేత్రస్థాయి-ంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగా, భీంపూర్ మండలం గొల్లఘాట్ గ్రామానికి చెందిన ఆదివాసీ రైతు మడవి గంగారాం గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న భూ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. సర్వే నంబర్ 74/1/3 లో గల 9.00 ఎకరాల సాగు భూమి గతంలో 'నిషేధిత జాబితా' (ఇనాం భూమి)లో ఉండటంతో పట్టా పొందడానికి వీలు లేకుండా పోయింది. రైతు గంగారాం సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి 'భూభారతి' చట్టం ద్వారా సమస్యను పరిష్కరించాలని భీంపూర్ తహసీల్దార్ బానోత్ రమేష్‌ను ఆదేశించారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, నిబంధనల ప్రకారం ఆ భూమిని రైతు పేరిట నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకాన్ని అందజేశారు. దశాబ్దాల కల సాకారమవడంతో రైతు గంగారాం ఆనందం వ్యక్తం చేస్తూ, తనకు అండగా నిలిచిన జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఆయనకు, రెవెన్యూ యంత్రాంగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కరీంనగర్‌లో ఉద్రిక్తత.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి

**కరీం నగర్ మే07( సమయం న్యూస్) :** కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కౌంటర్ ఇవ్వడంతో ఆయన అనుచరులు ఆగ్రహానికి గురైనట్లు సమాచారం. కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉన్నారనే సమాచారంతో అక్కడికి చేరుకున్న బండి సంజయ్ అనుచరులు దాడికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద ఉన్న కారు అద్దాలు పగలగొట్టడంతో పాటు క్యాంపు కార్యాలయంలో విధ్వంసం సృష్టించినట్లు తెలిసింది. ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.

## తెలంగాణ రవాణా శాఖ చేస్తున్న సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాల పై కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు

**న్యూ డిల్లీ మే07( సమయం న్యూస్)** :తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖ చేపడుతున్న సంస్కరణలు అభివృద్ధి చర్యల్లో బాగంగా రవాణా చెక్‌పోస్టుల రద్దు, వాహన్/సారథి వేదికల సమర్థవంతమైన అనుసంధానం, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లు మరియు రోడ్డు భద్రతా తనిఖీల వంటి సాంకేతికత ఆధారిత కార్యక్రమాల ద్వారా అమలును బలోపేతం చేయడాన్ని అభినందించిన నితిన్ గడ్కరీ..రవాణా శాఖ కార్యక్రమాలు డిజిటల్ పాలన, నిరాటంకమైన రవాణా నిర్వహణ మరియు మెరుగైన రహదారి భద్రత పట్ల రవాణా మంత్రిత్వ శాఖ యొక్క దార్శనికతకు పూర్తిగా అనుగుణంగా ఉన్నాయన్న నితిన్ గడ్కరీ . సుస్థిర రవాణాను ప్రోత్సహించడంలో మరియు ప్రజలలో అవగాహన కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమన్న నితిన్ గడ్కరీ..తెలంగాణ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు భాగంగా చేసిన అవగాహన కార్యక్రమాలకు సైతం రవాణా శాఖ ను అభినందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ..

# ఘనంగా రైతు వారోత్సవ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి సమయం న్యూస్ మే 07** సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రైతు వారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారుఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన రాజు, ఇజు, ాజు అధికారులు, అలాగే వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ తరఫున ఏ డి ఏ, మండల వ్యవసాయ అధికారులు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు (ాజుాం) రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ్రావీ-ఖఖాఖవీ పథకం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శనతో పాటు డ్రోన్ సాంకేతికత వినియోగంపై ప్రత్యేక వివరణ ఇచ్చారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ యంత్రాలను వినియోగించడం ద్వారా ఖర్చులు తగ్గించుకుని అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ మరియు వ్యవసాయాభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ్రాతీఫ్వవని జీుఇఅ మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయ మరియు విద్యుత్ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి దారుణం: హరీశ్ రావు

**హైదరాబాద్ మే07( సమయ్దం న్యూస్) :** కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బీజేపీ శ్రేణులు దాడి చేయడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ు. ఖుతీఅంష్త్ర ఙుశీ తీవ్రంగా ఖండించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల కార్యాలయాలపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా అనే సందేహం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటనలు జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు కొనసాగితే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హరీశ్ రావు హెచ్చరించారు.

# పాఠశాల విద్యా వ్యవస్థపై నీతి ఆయోగ్ నివేదిక విడుదల

**న్యూఢిల్లీ, మే 7:( సమయం న్యూస్) :** దేశంలోని పాఠశాల విద్యా వ్యవస్థపై నీతి ఆయోగ్ సమగ్ర విధాన నివేదికను విడుదల చేసింది. 'స్కూల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఇన్ ఇండియా: టెంపోరల్ అనాలిసిస్ అండ్ పాలసీ రోడ్ మ్యాప్ ఫర్ క్వాలిటీ ఎన్‌హాన్స్‌మెంట్' పేరుతో రూపొందించిన ఈ నివేదికను నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బెరీ, సీఈవో నిధి ఛిబ్బర్ విడుదల చేశారు. దేశంలో ప్రస్తుతం 14.71 లక్షల పాఠశాలల్లో 24.69 కోట్లకు పైగా విద్యార్థులు చదువుతున్నారని నివేదిక తెలిపింది. ప్రవేశాలు, మౌలిక వసతులు, సమానత్వం, సమగ్రత, డిజిటల్ విద్య, అభ్యాస ఫలితాలపై గత దశాబ్ద కాలపు పురోగతిని ఇందులో విశ్లేషించారు. విద్యుత్, మరుగుదొడ్లు, కంప్యూటర్లు, ఇంటర్నెట్, స్మార్ట్ క్లాస్ రూమ్‌లు వంటి సదుపాయాల్లో గణనీయమైన మెరుగుదల నమోదైందని నివేదిక పేర్కొంది. బాలికలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల నమోదు పెరగడం సానుకూల పరిణామమని వెల్లడించింది. విద్యా నాణ్యత పెంపు కోసం నివేదిక 13 ప్రధాన సిఫార్సులు చేసింది. పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, మౌలిక వసతుల బలోపేతం, ఉపాధ్యాయుల శిక్షణ, డిజిటల్ విద్య విస్తరణ, సమాన అవకాశాలు, ప్రాథమిక అక్షరాస్యత, వృత్తి విద్య, విద్యార్థుల సంక్షేమం, కృత్రిమ మేధ వినియోగం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చింది. ఈ సిఫార్సుల అమలుకు 33 కార్యాచరణ మార్గాలను, పురోగతిని అంచనా వేసేందుకు 125కుపైగా పనితీరు సూచికలను నివేదికలో పొందుపరిచారు.

# నల్లగొండ అభివృద్ధి అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, ఏప్రిల్ 7( సమయం న్యూస్) :** హిమాయత్‌నగర్ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ అంశాలపై జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పలు అభివృద్ధి ప్రతిపాదనలు చేశారు. కొత్త రిజిస్ట్రేషన్ కార్యాలయం, అదనపు ఎంఆర్వో అర్బన్-రూరల్ కార్యాలయాల మంజూరుకు ప్రభుత్వం అంగీకరించింది. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎదురుగా 70 ఎకరాల్లో కొత్త హౌసింగ్ కాలనీ ఏర్పాటు ప్రతిపాదనలు వేగవంతం చేయాలని సూచించారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో 9,640 ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారానికి నివేదిక కోరగా, 2బిహెచ్‌కే కాలనీలో పెండింగ్ పనుల కోసం రూ.1 కోటి మంజూరు చేశారు. ఎస్టీ జనాభా అధికంగా ఉన్న దేవరకొండ, ఆలేరు ప్రాంతాలకు అదనపు ఇండ్లు మంజూరు చేయాలని కూడా కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ అంశాలపై సానుకూలంగా స్పందించి చర్యలకు అంగీకారం తెలిపారు.

# శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**రాయికోడ్ సమయం న్యూస్ మే 07** రాయికోడ్ మండల కేంద్రంలో శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వీరభద్రేశ్వర ఆలయ కమిటీ డైరెక్టర్ కృష్ణవేణి వీరేశం ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఇందూరు కృష్ణ పూజారులు తదితరులు పాల్గొన్నారు

# ఫార్మా సిటీ భూములపై పోరాటం కొనసాగుతుంది

- కల్వకుంట్ల కవిత
- రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం

**హైదరాబాద్ మే07( సమయం న్యూస్) :** హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన "ఫార్మా సిటీలో ఏం జరుగుతోంది" రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత కల్వకుంట్ల కవిత పాల్గొని ఫార్మా సిటీ బాధిత రైతులకు మద్దతు ప్రకటించారు. ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని, ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంతపు భూసేకరణ సరికాదని ఆమె పేర్కొన్నారు. ఫార్మా సిటీ రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసిన కవిత, ప్రస్తుతం ప్రభుత్వాలు ప్రజలకు నిజాలు చెప్పే పరిస్థితిలో లేవని విమర్శించారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో రైతులు పండించే పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయలేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించినప్పటికీ, ఆ విషయాన్ని ప్రజలకు స్పష్టంగా వెల్లడించలేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్



అంశంలో కూడా ఇలాగే నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటమే మార్గమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఫార్మా సిటీ కోసం 13,500 ఎకరాలు సేకరించామని చెప్పినా, అందులో అధిక భాగం అసైన్డ్ భూములేనని కవిత ఆరోపించారు. రైతులు పట్టా భూములు ఇవ్వబోమని చెప్పినా బలవంతంగా భూములు తీసుకునేందుకు ప్రయత్నించారని తెలిపారు. కోర్టు స్టే ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని విమర్శించారు. ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాల భూసేకరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కానీ భూములు తీసుకున్న తర్వాత స్థానికులకు ఉపాధి, కాలుష్యం, జీవన భద్రతపై ఎలాంటి హామీ ఇవ్వడం లేదన్నారు. డేటా సెంటర్ల వల్ల కాలుష్యం, శబ్ద సమస్యలు వస్తాయని, వాటి ప్రభావంపై సరైన అంచనాలు లేవని వ్యాఖ్యానించారు. భూసేకరణలో వివక్ష కొనసాగుతోందని, పెద్ద భూస్వాముల భూములను వదిలి గిరిజనుల భూములను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. కురిమెట్ల ప్రాంతంలో గిరిజనుల భూములు తీసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, వారి పోరాటానికి తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు, ఉద్యమకారులకు నష్టం జరిగిందని అంగీకరించిన కవిత, ఆ ప్రభుత్వంలో తాను భాగస్వామిగా ఉన్నందుకు క్షమాపణ చెబుతున్నానని తెలిపారు. ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ అంశాల్లో రైతులకు మేలు జరిగే వరకు పోరాటంలో ముందుండి పాల్గొంటానని స్పష్టం చేశారు.

# రైతులకు ఎన్పీడీసీఎల్ పెద్దపీట వివిధ కార్యక్రమాలతో రైతులకు మరింత చేరువ

- రైతు వారోత్సవాలలో ఎన్పీడీసీఎల్ చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన
- ఎస్ఈ వెల్లడి

**ములుగు మే07( సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో, "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రైతు వారోత్సవాలలో భాగంగా గురువారం వ్యవసాయ క్షేత్రాలు -- సౌర విద్యుత్ కేంద్రాలు (్రావీ-ఖఖాఖవీ)" అనే అంశంపై రైతులకు ములుగు సర్కిల్ పరిధిలోని అన్ని మండలలలోని రైతువేదికలలో అవగాహన కల్పించామని బి. బిక్షపతి సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఫీూాం), సహకార సంఘాలు, ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల నుండి విచ్చేసి పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎన్పీడీసీఎల్ లో రైతులకు శ్రేయస్సు కొరకు అందిస్తున్న గృహ జ్యోతి, పొలం బాట/ ప్రజా బాట, విద్యుత్ భద్రతల గురించి దృశ్య రూపకంగా రూపొందించిన వీడియో విజువల్ ద్వారా ప్రదర్శన చేశామని చెప్పారు. ఇందులో ఎన్పీడీసీఎల్ లో రైతుల గురించి చేపడుతున్న కార్యక్రమాలను సవివరంగా వివరించారు. రాష్ట్రంలోని వ్యవసాయనికి ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, రైతులకు ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని చెప్పారు. గతంలో రైతులు చెల్లించే రూ. 20,000 నుండి రూ. 60,000 వరకు ఉన్న ా=జ చార్జీలను రద్దు చేశామని, రైతులు చెల్లించాల్సిన రుసుము వ్యవసాయ కనెక్షన్ కేవలం కిలోవాట్ కు రూ. 1,000 మాత్రమే అన్నారు. ఈ కొత్త విధానం ద్వారా వినియోగదారులు, రైతులు విద్యుత్ కనెక్షన్లు వేగంగా పొందగలరని ఎంత చార్జీలు చెల్లించాలో ముందుగానే స్పష్టత ఉంటుందని, అనవసర ఆలస్యం పూర్తిగా తగ్గుతుందని వివరించారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక శక్తి జోడించాలని తెలంగాణ రాష్ట్ర లక్ష్యంగా పెట్టుకున్నామని, సౌర, పవన, జల, భూఉష్ణ, బయోమాస్ మరియు గ్రీన్ హైడ్రోజన్ ప్రగతిలో తెలంగాణ సత్తా చాటాలని లక్ష్యం అన్నారు. ్రావీ సూర్యఘర్ పథకం క్రింద సోలార్ రూఫ్ టాప్ ను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ్రావీ ఖఖాఖవీ-ఏ పథకం క్రింద రైతులు తమ వ్యవసాయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా మిగిలిన విద్యుత్ ను డిస్కం కు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు. ్రావీ ఖఖాఖవీ-సి పథకం కింద 7.5 కిలో వాట్ల సోలార్ ద్వారా నడిచే పంపు సెట్ ను లైవ్ డెమో ద్వారా రైతులకు వివరించారు. ఈ పంపు సెట్ వలన వాడనప్పుడు అదనపు ఆదాయం సమకూరుతుందని వివారించారు. రైతులకు రాయితీలతో కూడిన సోలార్ పథకాలు సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు. మోడల్ సోలార్ విలేజ్ లో సోలార్ స్వయం సమృద్ధి లక్ష్యంతో రాష్ట్రంలోని 81 గ్రామాలు పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేయడం జరిగిందని. ఈ పథకం క్రింద 38,216 గృహ వినియోగదారులు, 16,078 వ్యవసాయ వినియోగదారులు నమోదు చేసుకున్నారని చెప్పారు. అలాగే వినియోగదారులకు, రైతులకు విద్యుత్ వినియోగంలో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మే 1వ తేదీ నుండి 7 వరకు వారం రోజుల పాటు సర్కిల్ పరిధిలో విద్యుత్ భద్రత వారోత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం, అజాగ్రత్త, ఆలసత్వం కారణంగా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, స్వీయ నియంత్రణ ముఖ్యమని అన్నారు. నిర్లక్ష్యంగా విద్యుత్ పరికరాల వినియోగం, పాడైన నాసిరకం, అతుకుల వైర్ల వినియోగం, ఎర్తింగ్ లేకపోవడం, తడిసిన చేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవడం వలన ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు.

**రైతులకు కీలక సూచనలు:**

తెగి పడిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదు, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి

తడి చేతులతో స్విచ్‌లు, పరికరాలు ఆపరేట్ చేయరాదు

గృహాల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో సరైన ఎర్తింగ్ వ్యవస్థ ఉండాలి

మీటర్లు, సర్వీస్ వైర్లు, స్విచ్‌బోర్డులు సకాలంలో తనిఖీ చేయించుకోవాలి

రైతులు మోటార్లు, పంప్‌సెట్లు వాడేటప్పుడు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

మోటార్ స్టార్టర్ల వద్ద ఇన్సులేషన్ సరిగా ఉండాలి

**తడి నేలపై నిలబడి స్విచ్ ఆన్ చేయరాదు**

విద్యుత్ లైన్లకు సమీపంలో నీటి పైపులు, లోహ పరికరాలు ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

విద్యుత్ శాఖ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రమాదకర లైన్లు, వంగిన విద్యుత్ స్తంభాలు, పాత వైర్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపడుతున్నారు. వినియోగదారులకు నిరంతరాయంగా, సురక్షితంగా విద్యుత్ సరఫరా చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.39 లక్షల ఆధునిక వైద్య పరికరాలు



**పెద్దపల్లి, మే 07( సమయం న్యూస్) :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. గురువారం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి కొత్తగా వచ్చిన సుమారు రూ.39 లక్షల విలువైన వైద్య పరికరాల ఏర్పాటు పూర్తయ్యిందని తెలిపారు. స్వల్ప సాంకేతిక ప్రక్రియలు పూర్తైన అనంతరం ప్రభుత్వ విప్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ సుమారు వెయ్యి మంది ఓపీ రోగులు ఆసుపత్రికి వస్తున్నందున వారికి అవసరమైన సేవలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫార్మసీ విభాగాన్ని పరిశీలించి మందుల లభ్యతపై ఆరా తీశారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్లిట్ ల్యాంప్, సి-ఆర్మ్ మిషన్, అల్ట్రాసౌండ్ మిషన్, స్పిరోమీటర్, ఆడియోమీటర్, ఫైబర్ ఆప్టిక్ లారింగోస్కోప్, డెర్మా చెయిర్ తదితర ఆధునిక పరికరాల వినియోగంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జలాల్పూర్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన: సీఐ శివశంకర్

- చెక్పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండాలి.
- పశువుల అక్రమ రవాణా, వరి ధాన్యం
- రాకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి.



**నారాయణపేట,మే,07(సమయం న్యూస్) :** నారాయణపేట మండల పరిధిలోని జలాల్పూర్ సమీపంలో ఏర్పాటు చేసిన బోర్డర్ చెక్‌పోస్ట్‌ను నారాయణపేట సీఐ శివశంకర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కర్ణాటక -- నారాయణపేట సరిహద్దు ప్రాంతాల మధ్య వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా నిరోధించడంతో పాటు, బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు బోర్డర్ వద్ద ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల నెంబర్లను రిజిస్టర్లు నమోదు చేయాలి సీఐ ఆదేశించారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీలలో నారాయణపేట పేట ఎస్సై-2 గాయత్రి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సి ఈ ఓ
- వాసం వెంకటేశ్వర్ రెడ్డి



**సంగారెడ్డి సమయం న్యూస్ మే 07 :**--భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న Upcoming Special Intensive Revision (SIR) కార్యక్రమాన్ని సమర్థవంతంగా, వేగవంతంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సి ఈ ఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ ఆర్ ఓ . రాజేందర్, ఏడు మంది ఏ ఈ ఆర్ ఓలు, బిఎల్‌వో సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు సీఈఓ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ప్రతి ఓటరును 2002 ఓటరు జాబితాతో అనుసంధానం చేసే ప్రక్రియను కచ్చితంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటం గమనించా మని , బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి వేగవంతంగా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియలో రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్ల సహకారం తీసుకోవాలని, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు ఓటర్లలో ఖజూఎశీఎఱఅస్త్ర ాా×= కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. మరణించిన, బహుళ నమోదులు ఉన్న, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అలాగే వీవీఐపీ, వీఐపీ ఓటర్ల వివరాలను కూడా గుర్తించాలని సూచించారు. ప్రతి అర్హత గల ఓటరు తమ వివరాలను మ్యాపింగ్ చేయించుకునేలా సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని పేర్కొంటూ, సంబంధిత ఏ ఈ ఆర్ ఓ లు యాక్షన్ ప్లాన్ ప్రకారం రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేషంలో ఈఆర్వో, ఏఈఆర్వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అదేశాలమేరకు

- యాలాల మండల కేంద్రంలో ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో...
- వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ..తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మెన్ పట్లోళ్ల నర్సింలు





**యాలాల మండలం, మే,07(సమయం న్యూస్) :** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం యాలాల మండల్ కేద్రం లో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రాభించిన తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, గ్రామ సర్పంచ్ సీ. హెచ్. శివయ్య, వికారాబాద్ జిల్లా మాజీ కో-అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ, గ్రామ ఉప సర్పంచ్ మల్కిరెడ్డి శోభ రాజు రెడ్డి, యాలాల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైపాల్, డైరెక్టర్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ మొగు లాప్ప, హన్మంతు, కార్యదర్శి హైమద్, మాజీ ఎంపీటీసీ మలాప్ప, వడ్ల శ్రీనివాస్, అధికారులు, డ్వాక్రాసంఘాలు తదితరులు వరి కొనుగోలు కేంద్రా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలి

- ఖాజీపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్నితనిఖీ చేసి..
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలి-
- డీపీఓ పి.సుధాకర్ రెడ్డి





**మద్దూర్ మండలం, మే,07(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)పి.సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో రామన్న, ఏపీఎం కృష్ణవేణి కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులకు అందుతున్న సౌకర్యాలు, వరి తూకం ప్రక్రియ, తేమ శాతం పరిశీలన, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యం.సాయప్పపాల్గొని రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యండి.షాజిల్, గ్రామ వార్డు మెంబర్లు, బి.శాంత్ కుమార్, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వి వో ఏ ల సమస్యల పరిష్కారానికై, మే 18 నుండి నిరవధిక సమ్మె.



**బంట్వారం మండలం, మే, 07(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పని చేస్తున్న ఐకేపీ (వి వో ఏ లు) తమ సమస్యల పరిష్కారం కోసం ఏపీఎం ఆనందం కు మే 18 నుండి నిర్వహించ తలపెట్టిన, ముందస్తు సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్ర కమిటీ(జేఏసీ )పిలుపు మేరకు ఈ నెల 18వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక శాంతియుత సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వి వో ఏ లు, మాట్లాడుతూ తమకు కనీస వేతనం 20 వేలు రూపాయలుగా నిర్ణయించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ అర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వి వో ఏ లకు కమ్యూనిటీ కోఆర్డినేటర్లుగా (సీసీ,లు) పదోన్నతులు కల్పించాలని కోరారు. అదేవిధంగా ఆరోగ్య బీమా, ట్యాబ్ సౌకర్యం అందించడంతో పాటు 58 జీవోను సవరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వి వో ఏ లు మశ్చందర్, సుభాష్, మహేందర్, మొల్లప్ప, ప్రవీణ్, ఆశీరెడ్డి, నరేందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## తల్లి లేకపోవడంతో చిన్న పక్షులకు ఆకలి తిరుస్తూ అమ్మ ప్రేమను పంచుతున్న..

- కొడంగల్ రెండో వార్డు కౌన్సిలర్ ఆర్.వాణిశ్రీ మధుసూదన్ యాదవ్



**కొడంగల్ మున్సిపల్, మే,07(సమయం న్యూస్) :** పిల్ల పక్షులకు ఆహారం అందిస్తూ అమ్మ లేని లోటును తీరుస్తున్నారు కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ తమ నివాసంలో గుడుపెట్టి సదుకుంటున్నా తల్లి పక్షి రెండు రోజుల క్రితం మరణించడంతో చిన్నగా ఉన్న పిల్లపక్షులు ఎగరలేని స్థితిలో ఉండి ఆహారం సేకరించలేని పరిస్థితి ఉండడంతో, పిల్ల పక్షులకు ఆహారం ఇబ్బంది అవుతుందని గ్రహించిన కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులు వాటికి ఆహారం అందిస్తూ వాటిని కాపాడుకుంటున్నారు. పిల్ల పక్షులకు అమ్మలా సంరక్షించడం, వాటికి కావలసిన ఆహారాన్ని అందించడం ప్రకృతిలో ఒక అద్భుతమైన ప్రక్రియ. తల్లి పక్షులు తమ పిల్లలను కాపాడుకోవడానికి ఎంతో శ్రమపడతాయి కానీ ఆ తల్లి లేకపోవడంతో చిన్న పక్షులకు ఆకలి తీరుస్తూ అమ్మ ప్రేమను పంచుతున్నారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీటీ రోడ్డు నిర్మాణ పనులు లో కొన్ని చెట్లు తొలగించడం తో వాటి గురించి కేసు నమోదు చేయకుండా ఉండేందుకు భద్రాచలం అటవీ శాఖ ఎఫ్ డి ఓ సుజాత రూ పది లక్షలు డిమాండ్ చేసి గురువారం రూ 3.5 లక్షలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో ఆమెను, చర్ల ఇంచార్జ్ డి ఆర్ ఓ కృష్ణయ్య ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. చర్ల మండలం పూసుగుప్ప ప్రాంతం లో రోడ్డు వేస్తుండగా పొరపాటున చెట్లు దెబ్బ తిన్నాయి ఈ ఎపిసోడ్ లో ఎఫ్ డి ఓ సుజాత పది లక్షలు డిమాండ్ చేసి భద్రాచలం కార్యాలయం లో 3.5 లక్షలు లంచం తీసుకుంటు డి ఆర్ ఓ తో పాటు పట్టుబడ్డారు. గతం లో కూడా కొత్తగూడెం అటవీ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి మూడున్నర లక్షలు లంచం తీసుకుంటు పట్టుబడ్డారు. అటవీ శాఖ లో అవినీతి పేరుకుపోయింది. ఎటువంటి సమాచారమైన ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1046 కాల్ చేయాలని ఎసిబి డిఎస్పి ఉమ్మడి జిల్లాల వై రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు

## ఐఫోన్.. ఆవేశం.. చివరకు విషాదం.



హైదరాబాద్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. ఐఫోన్ విషయంలో భార్యాభర్తల మధ్య జరిగిన చిన్న గొడవ పెద్ద విషాదానికి దారితీసింది. తీవ్ర మనస్థాపానికి గురైన భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. కుద్భిగూడ ప్రాంతంలో దారుణ ఘటనమృతురాలు బక్కి ప్రియ (42)గా గుర్తింపు20 ఏళ్ల క్రితం మల్లికార్జున్ ముస్తాపూర్‌తో వివాహందంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు సమాచారంఇటీవల కుటుంబం కొత్త ఐఫోన్ కొనుగోలు చేసిందిఆ ఐఫోన్‌ను భర్త తన కజిన్‌కు ఇచ్చినట్లు సమాచారం

ఈ విషయంపై ఆదివారం ఉదయం భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదంఆవేశంలో ఇంట్లో ఉన్న చెదల మందు తాగిన ప్రియవెంటనే స్పందించిన భర్త.. ఆస్పత్రికి తరలింపుకాచిగూడలోని సీసీ ష్రాఫ్ ఆస్పత్రిలో చికిత్సచికిత్స పొందుతూ ప్రియ మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారణమృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదుపోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభంఘటనపై స్థానికంగా తీవ్ర విషాదం నెలకొందిచిన్న చిన్న కుటుంబ వివాదాలు ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

## మహిళల భద్రతకు షీ టీమ్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి: షీ టీమ్ పోలీసులు




**నారాయణపేట, మే,07(సమయం న్యూస్) :** నారాయణపేట మండలంలోని కొల్లంపల్లి బస్టాప్ వద్ద మహిళలకు షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రత, రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా షీ టీమ్ కానిస్టేబుళు బాలరాజు, చెన్నప్ప మాట్లాడుతూ... మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసినా, అనుమానాస్పదంగా ప్రవర్తించినా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్ 8712670398 కు సమాచారం అందించాలని తెలిపారు. మహిళలపై జరిగే వేధింపులు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేయడం వంటి ఘటనలపై షీ టీమ్స్ వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటాయని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, తమ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు జ్యోతి, కవితతో పాటు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవానికి హాజరై, వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



**బంట్వారం మండలం,మే,07(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా బంట్వారం మండల కేంద్రంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్లో జరిగిన తొరమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ మేనల్లుడు, సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన,ఎక్కెల్లి విజయ్ కుమార్ రోజా, దంపతుల కుమారుడు కోడలు (వినయ్ కుమార్ రుచిత )ల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్.

# బీసీల హక్కుల కోసం ప్రధానికి బహిరంగ లేఖ



**హైదరాబాద్, మే 7సమయం న్యూస్ :** బీసీ ఇంటలెక్చువల్ ఫోరం,బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఈనెల పదోవ తారిఖున హైదరాబాద్ కు రానున్న ప్రధాని కీ బీసీల హక్కుల కోసం ప్రధానికి బహిరంగ లేఖ" అనే అంశంపై జరిగిన సమావేశానికి బీసీ పొలిటికల్ ఫ్రెంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథులుగా మాజీ ఐఏఎస్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ పాల్గొని మాట్లాడటం జరిగింది...

**చిరంజీవులు మాట్లాడుతూ...**ఈ దేశంలో బీసీలు ఇక మౌనంగా ఉండే పరిస్థితిలో లేరు. తమ హక్కుల కోసం, రాజ్యాంగబద్ధమైన వాటా కోసం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం, సామాజిక న్యాయం కోసం ఉద్యమించే దశలో ఉన్నారు.

ప్రధానమంత్రి మీరు స్వయంగా ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తిగా చెప్పుకుంటున్నారు. అయితే ఆ వర్గాల సమస్యలపై మీ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చూపుతోంది అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి. కేవలం ఎన్నికల సమయంలో బీసీల పేర్లు చెప్పడం కాదు, వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధానాలు తీసుకురావాలి.

**10 ప్రధాన డిమాండ్లు**

1. చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి.
2. తెలంగాణ లో 42% రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదంతో 9వ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలి.
3. జనగణనలో కులగణనను చేర్చి లెక్కించాలి.
4. బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.
5. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.
6. బీసీ రక్షణ చట్టం చేయాలి.
7. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పునఃసమీక్షించాలి.
8. రోహిణి కమిషన్ అమలుచేయాలి.
9. ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి,క్రిమిలేయర్ ను రద్దుచేయాలి.
10. ఉన్నత న్యాయస్థానాల్లో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలి.

న్యాయమైన డిమాండ్లు ,ఇవన్నీ రాజ్యాంగబద్ధమైన హక్కులు.

ఈ దేశ సంపద సృష్టిలో, వ్యవసాయంలో, కూలి రంగంలో, కళారంగంలో, వృత్తిరంగాల్లో బీసీల పాత్ర అపారమైనది. కానీ పాలనలో, అధికారంలో, న్యాయవ్యవస్థలో, బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం బీసీలు పక్కన పడిపోయారు. ఈ అసమానత తొలగించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. అందుకే ఈ సందర్భంగా ప్రధానమంత్రి గారిని గౌరవపూర్వకంగా కానీ గట్టిగా డిమాండ్ చేస్తున్నాం బీసీల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా స్పష్టమైన ప్రకటన చేయాలి. లేకపోతే దేశవ్యాప్తంగా బీసీ సమాజం ప్రజాస్వామ్య పద్ధతుల్లో భారీ ఉద్యమాలకు సిద్ధమవుతుంది అని అన్నారు.

**బాలాగోని బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ...**బీసీ హక్కుల పరిరక్షణ కోసం, బహుజన సమాజానికి జరుగుతున్న అన్యాయాలను దేశ ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లడం కోసం నిర్వహించడం జరిగింది.మా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి గారికి 10 ప్రధాన డిమాండ్లతో కూడిన లేఖను అందజేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రానికి ప్రధానమంత్రి గారు వస్తున్న ఈ సందర్భంగా, రాష్ట్రంలోని బీసీలు అన్ని రంగాల్లో ఎదుర్కొంటున్న వివక్షను దేశ నాయకత్వానికి తెలియజేయడం మా బాధ్యతగా భావిస్తున్నాము.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో చట్టసభల్లో బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదు. రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. మరో బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ పరిస్థితులు బహుజన సమాజాన్ని రాజకీయంగా మోసం చేస్తున్నాయని స్పష్టంగా కనిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా బీసీల హక్కుల విషయంలో నిజమైన నిబద్ధత చూపడం లేదు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, తర్వాత వాటిని నిలబెట్టుకోవడం లేదు. అందుకే ప్రధానమంత్రి తెలంగాణకు వస్తున్న ఈ సమయంలో మేము బీసీల గోసను బలంగా వినిపిస్తున్నాము.బీసీ పొలిటికల్ ఫ్రంట్ నాయకులు పాల్గొని బీసీలపై జరుగుతున్న వివక్షను ఖండిస్తున్నారు. పక్క రాష్ట్రంలో బీసీలకు రక్షణ చట్టం తీసుకువస్తున్నప్పుడు తెలంగాణలో ఎందుకు తీసుకురావడం లేదు, బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. విద్య, వైద్యం, ఉపాధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు వంటి అంశాల్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. హైకోర్టు తీర్పులు వచ్చినప్పటికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బడుగు బలహీన వర్గాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది.మహిళా రిజర్వేషన్ బిల్లులో కూడా బీసీ మహిళలకు వాటా ఎంత అన్నది స్పష్టంగా తేల్చకుండా ముందుకు వెళ్లకూడదు. బీసీ మహిళల హక్కులను రక్షించే విధంగా చట్టపరమైన భరోసా కల్పించాలి.

దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కలిపి 90 శాతం జనాభా ఉన్నప్పటికీ రాజకీయ అధికారంలో మాత్రం మా వాటా కనిపించడం లేదు. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన రాజకీయ రిజర్వేషన్లు, భాగస్వామ్యం వెంటనే అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.తెలంగాణలో బహుజనులే మెజారిటీ. అయినప్పటికీ అడుగడుగునా వివక్ష కొనసాగుతోంది. అందుకే మా 10 డిమాండ్లపై ప్రధానమంత్రి గారు స్పష్టమైన ప్రకటన చేయాలని, బీసీల సమస్యలపై దేశానికి హామీ ఇవ్వాలని ఈ సందర్భంగా మేము కోరుతున్నాము అని అన్నారు,

**అయిలీ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ...**కులాల వారీగా బీసీ కార్పొరేషన్ చైర్మన్లను ప్రకటించిన ప్రభుత్వం, ఆ కార్పొరేషన్లకు అవసరమైన అధికారాలు,నిధులు, స్వయం నిర్ణయాధికారాన్ని మాత్రం ఇవ్వలేదు. చైర్మన్ పదవులను కేవలం పేరుకే పరిమితంచేసి,జీతాలు,కుర్చీలు,వైస్ చైర్మన్ హోదాలకే పరిమితం చేయడం దురదృష్టకరం.బడ్జెట్‌ను పరిశీలిస్తే బీసీలపై ఎంత తీవ్రమైన వివక్ష కొనసాగుతోందో స్పష్టంగా కనిపిస్తుంది. కేటాయింపుల స్థాయిలోనే అన్యాయం జరుగుతోంది. కార్పొరేషన్లను బీసీల అభివృద్ధి కేంద్రాలుగా కాకుండా, కేవలం అప్పుల బంధనాలుగా మార్చేశారు. ప్రపంచ బ్యాంకు సహా వివిధ ఆర్థిక సంస్థల వద్ద అప్పులు తెచ్చి, ఆ భారాన్ని ప్రజల మీద మోపుతున్నారు. కానీ ఆ డబ్బులు బీసీ సంక్షేమానికి మాత్రం చేరడం లేదు.

ఒకవైపు భూముల ధరలు పెంచడం, మద్యం ధరలు పెంచడం, పన్నులు పెంచడం చేస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారు. మరోవైపు బీసీలకు రావాల్సిన పెన్షన్లు, సంక్షేమ పథకాలు, నిరుద్యోగ భృతి, బీసీ సబ్ ప్లాన్ నిధులు, కుల వృత్తుల అభివృద్ధి కార్పొరేషన్లకు నిధులు మాత్రం కేటాయించడం లేదు.కుల వృత్తుల పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. వృత్తి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో కూడా వివక్ష కొనసాగుతోంది. కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, మత్స్యకారులు, రజకులు, గొర్రెలు మేకలు పెంచుకునే యాదవులు, వడ్డెర, మేదర్లు మరియు ఇతర అనేక బీసీ కుల వృత్తుల ప్రజలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా, ఒక్క కుల వృత్తి అభివృద్ధికి సరైన నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమైన చర్య. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇదే విధానాన్ని కొనసాగిస్తోంది.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ బీసీ వర్గానికి చెందిన నాయకుడని చెప్పుకుంటున్నా, దేశవ్యాప్తంగా ఓబీసీల జనగణన చేపట్టడంలో మాత్రం వివక్ష . బీసీల అసలు జనాభా లెక్కించకుండా హక్కులు ఎలా ఇస్తారు, జనగణనలో ఓబీసీలను చేర్చడానికి కూడా సిద్ధంగా లేని బీజేపీ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా ఎండగట్టాల్సిన అవసరం ఉంది.రాష్ట్రాల్లో మాయమాటలతో అధికారంలోకి వస్తున్న పార్టీలు, బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయి. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నాయి. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో కూడా అగ్రకుల ఆధిపత్య రాజకీయాలను మళ్లీ బలపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం తక్షణమే బీసీలకు సంబంధించిన అన్ని అంశాలపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై కొనసాగిస్తున్న అన్యాయంపై స్పష్టమైన సమాధానం ఇవ్వకపోతే, ప్రధానమంత్రి వరకు నిరసనలను తీసుకెళ్లే కార్యాచరణను సమావేశం నిర్ణయిస్తుంది. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడతాం అని అన్నారు... ఈ సమావేశంలో ఇంటలెక్చువల్ ఫోరం,బీసీ పొలిటికల్ ఫ్రంట్ నాయకులు అంబాల నారాయణ గౌడ్ ,బైరు శేఖర్ ,ఎర్రమాదు వెంకన్న నేత ,సింగం నాగేశ్వర్ గౌడ్ , చెన్నా శ్రీకాంత్ నేత , నరేందర్ నేత,నరేష్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ సొంత నియోజకవర్గం కొడంగల్‌లో రూ.110 కోట్లతో వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి



**కొడంగల్ మున్సిపల్, మే,07(సమయం న్యూస్) :** ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన డిజైన్ ఖరారు చేసిన అధికారులుటెండర్ల ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి ఈ నెల 15వ తేదీ నుంచే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు 2027 మే 31 నాటికి ఆలయ పనులను పూర్తి చేయాలని నిర్ణయం

## గ్రామాల్లో ఐకెపి వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

● సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

**సమయం న్యూస్ గజ్వేల్ మే 07 :** జిల్లాలో అవసరమైన మేరకు వడ్లు, మొక్కజొన్న కొనుగోలుకు ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఇటీవల వడగండ్ల వానకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, నష్టపోయిన వరి మొక్కజొన్న మామిడి తోటలకు పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గ్రామాల్లో గత నెల రోజులుగా వరి కోతలు ప్రారంభమయ్యాయని వడ్లు ఐకెపి సెంటర్లలో, గ్రామాల్లో పోసి నెల రోజులవుతున్న ఐకెపి సెంటర్లు ఓపెన్ చేయడం లేదని, అనేక గ్రామాల్లో గోన సంచులు లారీలు రావడంలేదని దీంతో రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి మరలా ప్రభుత్వంతో ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. మొక్కజొన్న విత్తులు గ్రామాల్లో రోడ్ల పైన రాశులుగా పోశారని గత రెండు రోజుల క్రితం కురిసిన వానకు, బలంగా వీచిన గాలులకు అనేక గ్రామాల్లో మక్కలు తడిచాయని, వరిసెను ఒరిగిందని దీంతో అనేక మంది రైతులు నష్టపోవడం జరిగిందని రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు వందలాది ఎకరాల మామిడి తోటలో మామిడికాయలు రాలి పడిపోవడం వలన రైతు కుటుంబాలకు నష్టం జరిగిందని అన్నారు ఐకెపి సెంటర్లలో ఉన్న మక్కలు, వరి కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతు కుటుంబాలకు నష్ట పరిహారం ఇప్పించాలని కావున ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపించి రైతుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి..



**యాలాల మండలం, మే,07(సమయం న్యూస్) :** యాలాల మండల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం 7 గంటల సమయంలో కొడంగల్ నియోజక వర్గం లోని దౌల్తాబాద్ మండలం తిమ్మాయపల్లి గ్రామానికి చెందినటువంటి రవి గౌడ్ స/శీ కాశీనాథ్ గౌడ్ వయసు 22 సంవత్సరాలు తాండూర్ నుండి బైకుపై లక్ష్మీనారాయణపూర్ వైపు వస్తుండగా బైక్ నెంబర్ టూ 34ఎ1978 దానిపై వెళ్తుండగా అదే మార్గంలో వస్తున్నటువంటి లారీ నంబర్ ‌ూా 39బఎ 2826 ట్యాంకరు వెళ్తున్న క్రమంలో రసూల్ పూర దగ్గర బైక్ పై నుండి స్కిట్ అయి కిందపడడంతో లారీ అతని మీద నుండి వెళ్ళగా అక్కడికక్కడే మృతి చెందినట్లు యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు.

## ప్రమాదాల నివారణకు మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించాలి

### విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్‌లకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి సమయం న్యూస్ మే 07 :**జిల్లాలో పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలు, వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు తదితర విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌ల నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఎ) ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, విపత్తుల సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు టి.ఎల్. సంగీత, పాండు, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి తదితరులతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్‌డిఎంఎ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ మాట్లాడుతూ, జిల్లాల్లో వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు, పరిశ్రమలలో ప్రమాదాలు వంటి విపత్తులు సంభవించిన సమయంలో అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత అత్యంత అవసరమని తెలిపారు. ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, అందుకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు. విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు తక్షణ సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు అందించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆ సమయంలో పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్‌ఓపీ) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ప్రతి శాఖలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల ప్రాంతాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా సమగ్ర మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో అగ్నిమాపక శాఖ, పరిశ్రమల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), మున్సిపల్ శాఖ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పి.ఎం. కుసుమ్, సూర్య ఘర్ పథకాలతో సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహం

### మిడ్జిల్ రైతు వేదికలో అవగాహన సమావేశం నిర్వహించిన వ్యవసాయ, విద్యుత్ శాఖలు





**మహబూబ్ నగర్, మే 7( సమయం న్యూస్). :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా గురువారం మిడ్జిల్ మండల రైతు వేదికలో వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో రైతులకు సౌర విద్యుత్ పథకాలపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీడీసీఎల్ ఎస్ఈ భీమా నాయక్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి కుసుమ్-ఏ పథకం కింద వ్యవసాయ, బంజరు భూముల్లో సౌర విద్యుత్ పలకాలను ఏర్పాటు చేసి రైతులు విద్యుత్ ఉత్పత్తి చేసి విక్రయించుకోవచ్చన్నారు. 33/11 కిలోవాట్ సబ్‌స్టేషన్‌కు ఐదు కిలోమీటర్ల పరిధిలో 0.5 నుంచి 2 మెగావాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్లాంట్లను 25 సంవత్సరాల లీజుతో కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. దీంతో బొగ్గు, డీజిల్ వినియోగం తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహదం జరుగుతుందని చెప్పారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ఇంటి పైకప్పుపై సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసి యూనిట్‌కు రూ.3.14 చొప్పున విద్యుత్ శాఖకు విక్రయించవచ్చని వివరించారు. ఈ పథకానికి ప్రభుత్వం 80 శాతం వరకు సబ్సిడీ అందిస్తోందని, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 100 శాతం సబ్సిడీ కల్పిస్తోందని తెలిపారు. గృహ జ్యోతి లబ్ధిదారులు తమ ఇంటి వినియోగానికి అవసరమైన విద్యుత్ వినియోగించుకుని మిగిలిన విద్యుత్‌ను విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చున్నారు.జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేశ్ మాట్లాడుతూ, మే 4 నుంచి 9 వరకు రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగానే రైతు వేదికలో ఈ అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రైతులు ఈ పథకాలపై పూర్తి అవగాహన పొందుతూ దరఖాస్తుల కోసం విద్యుత్ శాఖను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ పందరి, మండల విద్యుత్ శాఖ ఏఈ, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ, ఎంపీడీవో గీతాంజలి, ఏఈవోలు, మిడ్జిల్ సర్పంచ్ శంకర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# తమ పదవులకు వెంటనే రాజీనామా చేయాలి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి రేవంత్ రెడ్డి తమ పదవులకు వెంటనే రాజీనామా చేయాలి
- వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్



**సమయం న్యూస్ గజ్వేల్ మే 07** వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూకరీంనగర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయం పై కరీంనగర్ నడిబొడ్డుపై పట్టపగలు విచక్షణ రహితంగా కర్రలతో రాడ్లతో దాడికి తెగబడ్డ బిజెపి రౌడీ బ్యాచ్ బండి సంజయ్ అనుచరులు దాడి చేయడం చాలా దారుణమని ఈ దాడి ప్రజాస్వామ్యంపై జరిగిందని ప్రజాస్వామాన్ని ఖూనీ చేయడమే అన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే నియోజకవర్గ ప్రజల యొక్క దేవాలయం అన్నారు,సంస్కారం లేకుండా దేవాలయం లాంటి కార్యాలయం పై బిజెపి రౌడీ మూకలు దాడికి పాల్పడడం చాలా దుర్మార్గం సిగ్గు సిగ్గు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్వయంగా దాడులు చేయించడం చాలా సిగ్గుచేటువని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని మండిపడ్డారుదాడులు చేయడం సంస్కారం కాదు ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా సమాధానం చెప్పవలసిన బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు బాధ్యతాయుతంగా మెలగాలి దాడులకు ఉసిగొల్పడం దాడులు చేయించడం సిగ్గుచేటు, బిజెపి దాడిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తులు ఫర్నిచర్ అద్దాలు కారు ధ్వంసం చేశారు.దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. దాడి చేసిన వారిపై కఠినాతి కఠినమైన చట్టాపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాంరాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందారు.దేశ హోం శాఖలో భాగ్యాత్యాయతమైన పదవిలో ఉండి శాంతిభద్రతలను కాపాడాల్సింది పోయి రౌడీలతో దాడి చేయించడం ప్రజాస్వామానికి గొడ్డలి పెట్టు అన్నారు,రాష్ట్రంలో ఒక శాసనసభ్యుడికి రక్షణ లేనప్పుడు సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టపగలే దొంగతనాలు, అత్యాచారాలు గుండాయిజం కాంగ్రెస్ బిజెపి పాలనలో మితిమీరిపోయాయని వాటిని కంట్రోల్ చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. శాంతియుత వాతావరణం నెలకొల్పావాల్సింది పోయి బండి సంజయ్ తన అనుచరులను ఉసిగొల్పి దాడికి తెగబడటం చాలా దారుణమని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ పార్టీ అడుగడుగున నిలదీసి ప్రజాక్షేత్రంలో నిలబెడతా ఉంటే తట్టుకోలేక విచ్చక్షణ కోల్పోయి అడ్డగోలుగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడి తమ వైఫల్యాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కప్పుపుచ్చుకుంటున్నాయని ప్రజలకు తెలియజేస్తే దాడులకు పాల్పడుతున్నారని ఇదేనా ప్రజాస్వామ్యం అంటే ప్రశ్నించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన రాష్ట్రం ఆర్థికంగా చితికెల పడిపోయిందని, దివాలా తీసిందని, పెట్టుబడులు రావడంలేదని, రియల్ ఎస్టేట్ మరియు వ్యాపారరంగలు పూర్తిగా దివాలా అయ్యాయా అని తెలిపారు.ప్రజలు కూడా సరైన సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణ-పాఠం చెప్తారని హెచ్చరించారు ప్రజలు అన్ని గమనిస్తున్నారు తగిన సమయంలో గుణపాఠం చెప్తారు

# నేడు ముఖ్యమంత్రి కొడంగల్ పర్యటన నేపథ్యంలో..ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహా మెహ్రా

**కొడంగల్ మున్సిపల్,07(సమయం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ పర్యటన నేపథ్యంలో సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మరియు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గురువారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమాల ప్రదేశాలను సందర్శించి, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాలయ కార్యక్రమానికి మరియు బహిరంగ సభకు వచ్చే భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని చోట్లా సరిపడా తాగునీరు అందుబాటులో ఉంచాలని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిరంతర విద్యుత్ సరఫరా మరియు ఇతర మౌలిక వసతులలో ఎక్కడా లోపం లేకుండా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేసిందని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీఐపీల భద్రతలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. దేవాలయ పరిసర ప్రాంతాలు, ముఖ్యమంత్రి





రాకపోకలు సాగించే మార్గాలు, పార్కింగ్ స్థలాలు మరియు సభా ప్రాంగణాన్ని స్వయంగా పరిశీలించిన ఎస్పీ మేడం , రద్దీ నియంత్రణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ మళ్లింపు వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ పర్యటనలో జిల్లా అడిషనల్ ఎస్పీ బి. రాములు నాయక్, ×ూఔ అడిషనల్ ఎస్పీ వాసుదేవరెడ్డి, డీఎస్పీలు ఎన్. శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్, నర్సింగ్ యాదయ్య, జానయ్య, సీఐలు, ఎస్సైలు మరియు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జాబ్ మేళా

**జనగామ మే07( సమయం న్యూస్) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇంటర్మీడియేట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు విద్యార్హత కలిగిన యువతకు వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కె. కోదండరాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్కెటింగ్, ఫైనాన్స్, బ్యాంకింగ్, హెల్త్ కేర్, ఐటీ బిజినెస్ సర్వీసెస్, కస్టమర్ సర్వీస్, హాస్పిటాలిటీ, డిజిటల్ మీడియా, లాజిస్టిక్స్, తదితర రంగాలలో 50కు పైగా ప్రముఖ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన జనగామ, హన్మకొండ, వరంగల్, ములుగు, భూపాలపల్లి మరియు మహబూబాబాద్ జిల్లాల యువత కోసం తేది: 08-05-2026న హనుమకొండలోని బాలసముద్రం, కొత్త బస్టాండ్ సమీపంలోని కాళోజి కళాక్షేత్రంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.జాబ్ మేళాలో పాల్గొనదలచిన అభ్యర్థులుప్రజాపాలన అధికారిక వెబ్సైట్ ద్వారా లేదా సంబంధిత౼= కోడ్ను స్కాన్ చేసి ఆన్లైన్లో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.జనగామ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ య-ువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇతర వివరాలకు జిల్లా యువజన, క్రీడల అధికారి, జనగామను 9182552593 నంబర్లో సంప్రదించవచ్చని కోరారు.

# వేసవి ప్రత్యేక రైలు పొడిగింపు

**సికింద్రాబాద్ మే07( సమయం న్యూస్) :** హైదరాబాద్ -- గోరఖ్‌పూర్ మధ్య నడుస్తున్న వేసవి ప్రత్యేక రైళ్లను పొడిగిస్తూ దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈ ప్రత్యేక రైళ్లు మరికొన్ని సర్వీసులు నడపనున్నట్లు అధికారులు తెలిపారు.హైదరాబాద్ నుంచి గోరఖ్‌పూర్‌కు వెళ్లే ప్రత్యేక రైలు నిర్ణీత తేదీల్లో అదనపు ట్రిప్పులు నిర్వహించనుంది.గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు కూడా ప్రత్యేక సర్వీసులు కొనసాగనున్నాయి.ఈ రైళ్లు మధ్యలో ప్రధాన స్టేషన్లలో ఆగుతూ ప్రయాణికులకు సేవలందించనున్నాయి.ప్రయాణికులు ముందస్తుగా రిజర్వేషన్ చేసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

# వ్యవసాయంలో టెక్నాలజీ ఉపయోగించుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ మే07( సమయం న్యూస్). :** వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు.గురువారం కొల్చారం మండలం పోతన శెట్టిపల్లిలో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వరము సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. మన దేశం వ్యవసాయ ఆధారిత దేశమని , రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని పిలునిచ్చారు. నూతన వంగడాలు, పనిముట్లు,యంత్రాలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసిల్దార్,అధికారులు పాల్గొన్నారు.

## మంగ్లీపై అసత్య ప్రచారం: కోర్టును ఆశ్రయించిన సింగర్

**హైదరాబాద్:** తనపై ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారం చేస్తున్నారంటూ ప్రముఖ సింగర్ మంగ్లీ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. తన పరువుకు నష్టం కలిగించే విధంగా ప్రసారం చేసిన వీడియోలు, సోషల్ మీడియా లింకులను వెంటనే తొలగించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.తనకు సంబంధం లేని మైక్రో ఫైనాన్స్ వివాదంలో తన పేరును లాగి అసత్య వార్తలు ప్రచారం చేశారని మంగ్లీ ఆరోపించారు. ముందస్తు ప్రణాళికతో కొందరు వ్యక్తులు, కొన్ని మీడియా సంస్థలు తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించారని పిటిషన్లో పేర్కొన్నారు.ఈ మేరకు రమావత్ మధు, అడ్వకేట్ సుబ్బారావు, హేమాకాంత్ రెడ్డి సహా పలు మీడియా సంస్థలు, డిజిటల్ మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లకు సిటీ సివిల్ కోర్టు నోటీసులు జారీ చేసింది. భవిష్యత్తులో తనపై అసత్య ప్రచారం చేయకుండా నిరోధించాలని మంగ్లీ కోర్టును కోరారు.

# ఈ నెల 11 నుండి హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్



**కొడంగల్ మండలం,(మం)మే,07(సమయం న్యూస్) :** ఈ నెల 11 నుండి ప్రారంభం అవుతున్న (నూూ ) హౌస్‌లిస్టింగ్ ఆపరేషన్స్, ఇది భారతదేశంలో జనాభా గణన యొక్క మొదటి దశ, ఇందులో భవనాలు మరియు గృహాలను జాబితా చేస్తారు.దీనికి సంబంధించిన సంచిక (కిట్) గురువారం తహసీల్దార్ కార్యాలయలో తాహేసిల్దార్ సమక్షంలో జనగణన కిట్లు, నియామక పత్రాలు మరియు ఐడీ కార్డులు, మన మండలంలోని ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైజర్స్ అందరికీ ఇవ్వడం జరిగింది. ఇది వరకే రెండో విడతలో ట్రైనింగ్ కూడా పూర్తి చేయడం జరిగిందని తాహేసిల్దార్ తెలిపారు.క్షేత్ర స్థాయి లో ఏదైనా ఇబ్బంది ఉంటే ఛార్జ్ ఆఫీసర్ అయినా తాహేసిల్దార్ కు లేదా సూపర్వైజర్ కు తెలియజేస్తే సమస్య పరిష్కారం చేస్తాము అని తాహేసిల్దార్ రాంబాబు తెలపడం జరిగిందని వారు తెలిపారు.

# మే 10న చలో పరేడ్ గ్రౌండ్

- బీజేపీ స్టేట్ కార్యనిర్వాహక సభ్యులు పునామ్ చంద్ లాహోటి



**కొడంగల్ మున్సిపల్, (మం) మే,07(సమయం న్యూస్) :** చలో పరేడ్ గ్రౌండ్స్ బహిరంగ సభ 10 మే నాడు మధ్యానం 3 గంటలకు మూడవ సారి ప్రధాన మంత్రి అయిన తర్వాత ప్రధాని మోడీ మొదటి సారి తెలంగాణ రాష్ట్ర కి రావడం జరుగుతుందని కొడంగల్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున రావాలని బీజేపీ తెలంగాణ స్టేట్ కార్యనిర్వాహక సభ్యులు పూనమ్ చంద్ లాహోటి కోరారు. మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి జనరల్ సెక్రటరీ మహేష్ బాబు, సీనియర్ నాయకులు చంద్రప్ప ఉన్నారు.

# విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిపై షోకాజ్ నోటీసులు



**గంగారం/మహబూబాబాద్ మే 7( సమయం న్యూస్) :** గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నిర్వహణలో జిల్లా కలెక్టర్ గారి ఆకస్మిక తనిఖీ లో నిర్లక్ష్యం జరిగినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ సంబంధిత ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆసుపత్రిలో విధులు సక్రమంగా నిర్వహించని స్థానిక వైద్యులు మరియు సంబంధిత సిబ్బందికి ఈ రోజు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, విధుల పట్ల నిర్లక్ష్యం ఏ స్థాయిలోనైనా సహించబోమని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు.ఆసుపత్రులలో సమయపాలన, రోగులకు మర్యాదపూర్వక సేవలు, మందుల లభ్యత, పరిశుభ్రత వంటి అంశాలలో ఎటువంటి అలసత్వం ఉండరాదని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని హెచ్చరించారు. విధి నిర్వహణలో అలక్ష్యం చేసిన సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు.

# తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ ద్వారా UPSC CSAT-2026 ఉచిత శిక్షణ

**జనగామ మే 07( సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనార్టీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఖూజ జూూ--2026 పరీక్షకు సంబంధించి 2026-27 విద్యా సంవత్సరానికి మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణలో రిజర్వేషన్ నిబంధనల ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అలాగే అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశాలు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన సాధారణ లేదా ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థులు ఖూజ జూూ--2026 ప్రవేశ పరీక్ష కోసం తేదీ 07-05-2026 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తులను https://cet.cgg.gov.in/tmreis వెబ్‌సైట్ ద్వారా సమర్పించవచ్చని పేర్కొన్నారు.దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 31-05-2026 కాగా, ప్రవేశ పరీక్షను 14-06-2026న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల కన్నా తక్కువగా ఉండాలని, అర్హత కలిగిన మైనార్టీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# లక్నో సూపర్ కిక్!



ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠ పోరు ▪ వర్షం కారణంగా పందొమ్మిది ఓవర్లకే మ్యాచ్

బెంగుళూరు ముందు 213 పరుగుల భారీ లక్ష్యం ▪ ఆకాశమే హద్దుగా చెలరేగిన మిచెల్ మార్ష్

బెంగుళూరుపై తొమ్మిది పరుగుల తేడాతో ఎల్ ఎస్ జీ గెలుపు



**లక్నో, మే 8:** ఐపీఎల్‌లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న లక్నో సూపర్ జెయింట్స్ కు ఎట్టకేలకు ఊరట లభించింది. గురువారం ఎకానా క్రికెట్ స్టేడియం బీ గ్రౌండ్ వేదికగా రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు(ఆర్‌సీబీ)తో జరిగిన ఉత్కంఠ పోరులో లక్నో 9పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. వర్షం కారణంగా పందొమ్మిది ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్ లో అభిమానులకు అసలైన టీ20 మజా దొరికింది. సెంచరీతో కదం తొక్కిన మిచెల్ మార్ష్ లక్నో విజయానికి బాటలు వేయగా.. బెంగుళూరు బ్యాటర్లు రాజత్ పాటిదార్, టిమ్ డేవిడ్ ఆఖరి వరకు పోరాడినా పరాజయం తప్పలేదు. గత ఐదారు మ్యాచ్ లుగా ఓటములతో కుంగిపోయిన లక్నో సూపర్ జెయింట్స్ ఈ సంచలన గెలుపుతో మళ్లీ విజయాల బాట పట్టింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బెంగుళూరు ఫీల్డింగ్ ఎంచుకోవడంతో లక్నో మొదట బ్యాటింగ్ కు దిగింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. బెంగుళూరు బౌలర్లను ఊచకోత కోస్తూ కేవలం యాభై ఆరు బంతుల్లోనే 111 పరుగులు సాధించాడు. అతడికి తోడుగా నికోలస్ పూరన్ (23 బంతుల్లో 38), రిషబ్ పంత్ (10 బంతుల్లో అజేయంగా 32) మెరుపులు మెరిపించడంతో లక్నో నిర్ణీత పందొమ్మిది ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోరు సాధించింది. బెంగుళూరు బౌలర్లలో కృనాల్ పాండ్యా, జోష్ హేజిల్ వుడ్, రసిఖ్ సలామ్ తలో వికెట్ తీశారు.

### ఉత్కంఠ ఛేదన.. వృథా అయిన పోరాటం..

వర్షం అంతరాయంతో డీ ఎల్ ఎస్ పద్ధతిలో బెంగుళూరు ముందు పందొమ్మిది ఓవర్లలో 213 పరుగుల సవాల్ నిలిచింది. భారీ ఛేదనలో బెంగుళూరు బ్యాటర్లు సైతం ధీటుగా బదులిచ్చారు. ఏ దశలోనూ తగ్గకుండా స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. రాజత్ పాటిదార్ ముప్పై ఒక్క బంతుల్లో 61 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలవగా.. టిమ్ డేవిడ్ పదిహేడు బంతుల్లో 40 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. దేవదత్ పడిక్కల్ ఇరవై ఐదు బంతుల్లో 34 పరుగులు సాధించాడు. అయితే లక్నో బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో బెంగుళూరు నిర్ణీత పందొమ్మిది ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 203 పరుగులకే పరిమితమైంది. దీంతో ఆఖరి ఓవర్ వరకు సాగిన ఉత్కంఠ పోరులో తొమ్మిది పరుగుల తేడాతో లక్నో విజయాన్ని సొంతం చేసుకుంది. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్ మూడు వికెట్లతో చెలరేగగా.. షాబాజ్ అహ్మద్ రెండు, మహ్మద్ షమీ ఒక వికెట్ పడగొట్టారు



# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై వార్నర్ పశ్చాత్తాపం

**సిడ్నీ, మే 7 :** మద్యం సేవించి కారు నడిపిన ఘటనపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ తీవ్ర పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. ఈస్టర్ సందర్భంగా జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కోర్టుకు హాజరైన అనంతరం తన తప్పును అంగీకరించినట్లు ఆయన న్యాయవాది వెల్లడించారు. మద్యం సేవించిన తర్వాత కారు నడపకుండా క్యాబ్‌లో వెళ్లాల్సిందని, తాను తీసుకున్న నిర్ణయం తప్పని వార్నర్ భావిస్తున్నట్లు న్యాయవాది బాబీ హిల్ మీడియాకు తెలిపారు. స్నేహితుడి ఇంట్లో మూడు గ్లాసుల వైన్ తాగిన తర్వాత కారులో బయల్దేరినట్లు వార్నర్ చెప్పాడన్నారు. సిడ్నీలోని మరౌబ్రా ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో వార్నర్ చిక్కుకున్నాడు. ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేస్తున్నట్లు గమనించిన అతడు కొంత దూరంలో కారును ఆపినప్పటికీ, అనుమానం వచ్చిన పోలీసులు వెళ్లి పరీక్షలు నిర్వహించారు. శ్వాస పరీక్షలో చట్టపరంగా అనుమతించిన పరిమితికి రెండింతలు ఎక్కువగా ఆల్కహాల్ స్థాయి నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా వార్నర్ తన ప్రవర్తన నిర్లక్ష్యంగా ఉందని అంగీకరించాడని, తదుపరి విచారణలో కోర్టుకు క్షమాపణలు తెలిపే అవకాశం ఉందని న్యాయవాది పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్ ప్రస్తుతం వివిధ దేశాల్లో ఫ్రాంచైజీ క్రికెట్ మాత్రమే ఆడుతున్నాడు.




# బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ, మే 7 :** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగే ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2027 షెడ్యూల్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా అధికారికంగా ప్రకటించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా జట్టు భారత్‌లో పర్యటించనుంది. సిరీస్‌లో తొలి టెస్టు 2027 జనవరి 21న నాగ్‌పూర్ వేదికగా ప్రారంభం కానుంది. రెండో టెస్టు జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు చెన్నైలో జరుగుతుంది. మూడో టెస్టు ఫిబ్రవరి 11 నుంచి 15 వరకు గువహటిలో నిర్వహించనున్నారు. నాలుగో టెస్టు ఫిబ్రవరి 19 నుంచి రాంచీలో జరగనుండగా, చివరి టెస్టు ఫిబ్రవరి 27 నుంచి అహ్మదాబాద్‌లో నిర్వహించనున్నారు. ఇటీవల భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లు ప్రపంచవ్యాప్తంగా భారీ ఆసక్తిని రేకెత్తించాయి. ఈ నేపథ్యంలో 2027 సిరీస్‌పైనా ఇప్పటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో భారత పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియా-ఏ జట్టు కూడా భారత్-ఏ జట్టుతో బహుళ ఫార్మాట్ సిరీస్ ఆడనుంది. సెప్టెంబర్ 22 నుంచి పుదుచ్చేరిలో తొలి నాలుగు రోజుల మ్యాచ్ ప్రారంభం కానుంది. అనంతరం మరో ఫోర్‌డే మ్యాచ్‌తో పాటు మూడు వన్డేలు కూడా జరుగనున్నాయి. మరోవైపు భారత అండర్-19 జట్టు కూడా స్వదేశంలో ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో సిరీస్ ఆడనుంది. రాజ్‌కోట్, అహ్మదాబాద్ వేదికలుగా మూడు వన్డేలు, రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.

### బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ షెడ్యూల్ ఇలా ఉంది:


**జనవరి 21 - తొలి టెస్టు - నాగ్‌పూర్**
**జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 - రెండో టెస్టు - చెన్నై**
**ఫిబ్రవరి 11 నుంచి 15 - మూడో టెస్టు - గువహటి**
**ఫిబ్రవరి 19 నుంచి 23 - నాలుగో టెస్టు - రాంచీ**
**ఫిబ్రవరి 27 నుంచి - ఐదో టెస్టు - అహ్మదాబాద్**

# తీవ్ర నిరాశలో సలీల్ అంకోలా



**పూణే, మే 7 :** టీమిండియా మాజీ క్రికెటర్, ఫాస్ట్ బౌలర్ సలీల్ అంకోలా ప్రస్తుతం తీవ్ర నిరాశతో బాధపడుతున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు వెల్లడించారు. పూణే సమీపంలోని ఒక పునరావాస కేంద్రంలో చికిత్స పొందుతున్నట్లు ఆయన భార్య రియా అంకోలా తెలిపారు. 2024 అక్టోబర్‌లో సలీల్ తల్లి మాలా అశోక్ అంకోలా అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించిన తర్వాత నుంచి ఆయన తీవ్ర మానసిక వేదనలోకి వెళ్లిపోయినట్లు రియా వెల్లడించారు. తల్లి మరణాన్ని జీర్ణించుకోలేక సలీల్ తీవ్రంగా కుంగిపోయాడని తెలిపారు. “గత కొన్ని నెలలుగా సలీల్ తరచూ అనారోగ్యానికి గురవుతున్నాడు. అందుకే ప్రశాంత వాతావరణంలో చికిత్స అందించాలనే ఉద్దేశంతో రెండు వారాల క్రితం పునరావాస కేంద్రంలో చేర్పించాం” అని రియా పేర్కొన్నారు. ఇది మొదటిసారి కాదు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం కూడా మద్యపాన వ్యసనం కారణంగా సలీల్ పునరావాస కేంద్రంలో చికిత్స పొందిన విషయం తెలిసిందే. సలీల్ అంకోలా 1989 నుంచి 1997 మధ్య భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఒక టెస్టు, 20 వన్డేల్లో భారత తరఫున ఆడాడు. 1989లో పాకిస్థాన్‌పై జరిగిన మ్యాచ్‌లో సచిన్ టెండూల్కర్‌తో కలిసి అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. దేశీయ క్రికెట్‌లో ముంబై, మహారాష్ట్ర జట్ల తరఫున 54 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి 181 వికెట్లు సాధించాడు. అనంతరం పలు హిందీ సినిమాలు, టెలివిజన్ కార్యక్రమాల్లో కూడా నటించి గుర్తింపు పొందాడు.

# అభిషేక్ శర్మ ధాటికి రికార్డులు బద్దలు



**హైదరాబాద్, మే 7 :** ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్, భారత స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, మహేంద్ర సింగ్ ధోనీ రికార్డులను టార్గెట్ చేశాడు. పంజాబ్‌పై కేవలం 13 బంతుల్లోనే 35 పరుగులు చేసిన అభిషేక్, ఒకే ఓవర్‌లో 20కి పైగా పరుగులు సాధించిన భారతీయ బ్యాటర్ల జాబితాలో ధోనీ సరసన చేరాడు. ఇప్పటివరకు ధోనీ 10 సార్లు ఈ ఘనత సాధించగా, తాజా మ్యాచ్‌తో అభిషేక్ కూడా 10వసారి ఈ మార్కును అందుకున్నాడు. దీంతో 9 సార్లు ఈ ఫీట్ సాధించిన రోహిత్ శర్మను అభిషేక్ వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం ధోనీ మ్యాచ్‌లకు దూరంగా ఉండటంతో, మరోసారి 20కి పైగా పరుగులు ఒకే ఓవర్‌లో సాధిస్తే అభిషేక్ అగ్రస్థానాన్ని సొంతం చేసుకోనున్నాడు. పంజాబ్‌తో మ్యాచ్‌లో మార్కో యాన్సెన్ వేసిన ఓవర్‌లో అభిషేక్ విజృంభించాడు. వరుసగా సిక్సర్లు, ఫోర్లు బాదుతూ ఆ ఓవర్‌లో మొత్తం 21 పరుగులు రాబట్టాడు. అతడి దూకుడు బ్యాటింగ్‌తో సన్‌రైజర్స్‌కు శుభారంభం లభించింది. ఒకే ఓవర్‌లో 20కి పైగా పరుగులు సాధించిన భారతీయ బ్యాటర్ల జాబితా ఇలా ఉంది:

**10 సార్లు - మహేంద్ర సింగ్ ధోనీ**
**10 సార్లు - అభిషేక్ శర్మ**
**9 సార్లు - రోహిత్ శర్మ**
**8 సార్లు - రిషబ్ పంత్**
**7 సార్లు - హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, కేఎల్ రాహుల్**

ఈ మ్యాచ్‌లో అభిషేక్‌తో పాటు హెన్రిక్ క్లాసెన్, ఇషాన్ కిషన్ కూడా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 235 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం పంజాబ్‌ను 202 పరుగులకు పరిమితం చేసి 33 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో హైదరాబాద్ జట్టు 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.

# ఐపీఎల్‌కు ఆసీస్ బోర్డు గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ, మే 7:** ఐపీఎల్ ఫ్రాంచైజీలకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు గుడ్‌న్యూస్ చెప్పింది. పాకిస్థాన్‌తో జరగనున్న వన్డే సిరీస్ కంటే ఐపీఎల్ బాధ్యతలకే ప్రాధాన్యం ఇవ్వాలని తమ ఆటగాళ్లకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో పలువురు ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్లు ఐపీఎల్ ముగిసే వరకు భారత్‌లోనే ఉండనున్నారు. మే 30 నుంచి పాకిస్థాన్‌తో ఆస్ట్రేలియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. షెడ్యూల్ ప్రకారం కంగారూ జట్టు మే 22న ఇస్లామాబాద్ చేరుకోవాల్సి ఉంది. అయితే ఐపీఎల్ 19వ సీజన్ మే 31 వరకు కొనసాగనుండటంతో ప్లే ఆఫ్స్, ఫైనల్‌లో పాల్గొనే ఆటగాళ్లకు మినహాయింపు ఇచ్చినట్లు సమాచారం. దీంతో వన్డే కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సహా దాదాపు పన్నెండుమంది ఆటగాళ్లు పాకిస్థాన్ పర్యటనకు దూరంగా ఉండే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా ద్వైపాక్షిక సిరీస్‌ల సమయంలో ఆటగాళ్లను వెంటనే జాతీయ జట్టులో చేరాలని ఆస్ట్రేలియా బోర్డు ఆదేశిస్తుంది. కానీ ఈసారి మాత్రం ఐపీఎల్ పూర్తయ్యాకే రావచ్చని చెప్పడం విశేషంగా మారింది. ఐపీఎల్ కోసం పాకిస్థాన్ సిరీస్‌కు దూరమయ్యే అవకాశమున్న ఆటగాళ్లలో ప్యాట్ కమిన్స్, మిచెల్ మార్ష్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్, బార్ట్‌లెట్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, కామెరూన్ గ్రీన్, మార్కస్ స్టోయినిస్, కూపర్ కొన్నొల్లీ వంటి స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. ప్రస్తుతం కమిన్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, ట్రావిస్ హెడ్ కూడా అదే జట్టుకు ఆడుతున్నాడు. హేజిల్‌వుడ్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, మిచెల్ స్టార్క్ ఢిల్లీ జట్టులో ఉన్నాడు. మార్ష్, ఇంగ్లిస్ లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడుతున్నారు. స్టోయినిస్, బార్ట్‌లెట్, కొన్నొల్లీ పంజాబ్ కింగ్స్ జట్టులో భాగంగా ఉన్నారు. ఆస్ట్రేలియా బోర్డు నిర్ణయంతో ప్లే ఆఫ్స్‌కు చేరే జట్లకు ఇది పెద్ద ఊరటనిచ్చే అంశంగా మారింది. స్టార్ ఆటగాళ్లు పూర్తి సీజన్ అందుబాటులో ఉండటంతో ఐపీఎల్ పోటీ మరింత రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.




# 'మా ఇంటి బంగారం' విడుదల వాయిదా

హైదరాబాద్, మే 7 : ప్రముఖ నటి సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమా విడుదల వాయిదా పడినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చాలా కాలం తర్వాత సమంత పూర్తి స్థాయి శక్తివంతమైన పాత్రలో కనిపించనున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన ప్రచార దృశ్యాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. దర్శకురాలు నందిని రెడ్డి ఈ చిత్రాన్ని కుటుంబ భావోద్వేగాలు, ఉత్కంఠభరితమైన పోరాట సన్నివేశాల మేళవింపుతో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను సమంత తన సొంత నిర్మాణ సంస్థపై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సాధారణ గృహిణిలా కనిపించే మహిళ అవసరమైన సమయంలో ధైర్యంగా ఎదురుదాడి చేసే పాత్రలో సమంత కనిపించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రచార దృశ్యాల్లో చూపించిన పోరాట సన్నివేశాలు అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచాయి. మొదట ఈ చిత్రాన్ని మే 15న విడుదల చేయాలని చిత్రబృందం భావించింది. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐపీఎల్ 2026 సందడి కొనసాగుతుండటంతో సినిమా ప్రదర్శనలపై ప్రభావం పడే అవకాశం ఉందని నిర్మాతలు అంచనా వేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిత్ర విడుదలను జూన్ 19కు మార్చినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది. భావోద్వేగాలు, కుటుంబ కథనం, ఉత్కంఠభరిత సన్నివేశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాతో సమంత మరోసారి తన నటనలో కొత్త కోణాన్ని చూపించబోతున్నారని అభిమానులు భావిస్తున్నారు. విడుదల వాయిదా పడటం కొంత నిరాశ కలిగించినప్పటికీ, సరైన సమయంలో విడుదలైతే సినిమాకు మరింత మంచి ఆదరణ లభించే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆ పాత్రకు నేను సెట్ కాలేదు..

## సాయి పల్లవి ఆసక్తికర వ్యాఖ్యలు

**ముంబై, మే 7 :** సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవి ప్రస్తుతం వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. తెలుగు, తమిళంతో పాటు బాలీవుడ్‌లోనూ పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో నటిస్తూ కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. అయితే తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రస్తుతం సాయి పల్లవి బాలీవుడ్‌లో రూపొందుతున్న 'రామాయణం' చిత్రంలో సీత పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో రణబీర్ కపూర్ శ్రీరాముడి పాత్రలో కనిపించనుండగా, ఈ చిత్రం రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదే సమయంలో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా తెరకెక్కిన 'ఏక్ దిన్' సినిమాలో కూడా ఆమె నటించారు. ఇటీవల విడుదలైన 'ఏక్ దిన్' సినిమా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన అందుకుంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సాయి పల్లవి సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలను వెల్లడించారు. "ఈ సినిమా చేయడానికి ప్రధాన కారణం కథే. భావోద్వేగాలతో కూడిన, మనసుకు హాయిగా అనిపించే పాత్ర చేయాలనిపించింది. షూటింగ్ సమయంలో కూడా మానసిక ఒత్తిడి లేకుండా ఉండే కథ కావాలనుకున్నాను. కథ విన్నప్పుడు హాలీవుడ్ చిత్రం 'బిఫోర్ సన్‌రైజ్' గుర్తుకు వచ్చింది. అందుకే వెంటనే అంగీకరించాను" అని తెలిపారు. అయితే సినిమా ప్రీమియర్ చూసిన తర్వాత తనకు భిన్నమైన భావన కలిగిందని సాయి పల్లవి చెప్పారు. "సినిమా చూసాక ఈ పాత్రకు నేను పూర్తిగా సరిపోలేదేమో అనిపించింది. ఇదే విషయాన్ని అమీర్ ఖాన్ గారితో కూడా చెప్పాను. నా బదులు మరింత చలాకీగా, ఉత్సాహంగా ఉండే కొత్త అమ్మాయిని ఎంపిక చేసి ఉంటే బాగుండేదేమో అనిపించింది" అని వెల్లడించారు. సాయి పల్లవి చేసిన ఈ నిజాయితీ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తన నటనపై స్వయంగా విశ్లేషించుకోవడం, పాత్రకు తాను ఎంతవరకు న్యాయం చేశానో బహిరంగంగా చెప్పడం ఆమె వ్యక్తిత్వాన్ని చూపిస్తోందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.





# అగధ టీజర్ విడుదల



కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్‌ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా? రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# శ్రియ అందాల మెరుపులు

హైదరాబాద్, మే 7: సీనియర్ హీరోయిన్ శ్రియ శరణ్ భారతీయ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. రెండు దశాబ్దాలకుపైగా సినీ ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అందం, అభినయం, గ్లామర్‌తో పాటు విభిన్న పాత్రలను పోషిస్తూ తన ప్రత్యేకతను నిలబెట్టుకున్నారు. శ్రియ సినీ ప్రయాణం బాలీవుడ్ చిత్రం 'తుఝే మేరీ కసమ్'తో ప్రారంభమైంది. అనంతరం విక్రమ్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇష్టం' సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. మొదటి సినిమాతోనే తన అందం, నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న శ్రియ.. ఆ తర్వాత వరుస అవకాశాలను అందుకున్నారు. తెలుగులో మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, బాలకృష్ణ, ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు వంటి అగ్రహీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ, మలయాళ భాషల్లోనూ అనేక విజయవంతమైన చిత్రాల్లో నటించి దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్‌లోనూ శ్రియ అదే జోష్‌తో కొనసాగుతున్నారు. స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రలు పోషించడంతో పాటు మహిళా ప్రాధాన్య కథల్లో నటిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. పాత్రల ఎంపికలో వైవిధ్యాన్ని చూపిస్తూ తన నటనతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే ఆమె చేతిలో పలు ఆసక్తికర ప్రాజెక్టులు ఉన్నాయి. తమిళంలో 'నరగసూరన్', 'సందక్కారి', తెలుగులో 'ఆట నాదే వేట నాదే', అలాగే బాలీవుడ్‌లో అజయ్ దేవగన్‌తో కలిసి 'దృశ్యం 3' చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ సినిమాలపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.వయసుతో సంబంధం లేకుండా గ్లామర్, ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ శ్రియ ఇప్పటికీ యువ హీరోయిన్లకు గట్టి పోటీ ఇస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉండగా, తరచూ తన స్టైలిష్ ఫొటోలతో అభిమానులను ఆకట్టుకుంటున్నారు.

# నయన్ లైఫ్‌స్టైల్ ఖర్చుపై విఘ్నేష్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 7 :** దక్షిణాది సినీ పరిశ్రమలో 'లేడీ సూపర్ స్టార్'గా గుర్తింపు పొందిన నయనతార విలాసవంతమైన జీవనశైలి గురించి ఎప్పుడూ చర్చలు జరుగుతూనే ఉంటాయి. తాజాగా ఆమె భర్త, దర్శకుడు విఘ్నేష్ శివన్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నయనతార సౌకర్యవంతమైన జీవితం గడపాలంటే రోజుకు ఎంత ఖర్చవుతుందనే అంశంపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నయనతార ప్రస్తుతం దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ అగ్ర నటిగా కొనసాగుతున్నారు. 'జవాన్' సినిమాతో వెయ్యి కోట్ల క్లబ్‌లో చోటు సంపాదించిన ఆమెకు దేశవ్యాప్తంగా భారీ అభిమాన వర్గం ఉంది. సినిమాలతో పాటు నిర్మాణ సంస్థలు, చర్మ సంరక్షణ ఉత్పత్తులు, ఇతర వ్యాపారాల ద్వారా కూడా భారీ ఆదాయం పొందుతున్నారు. చెన్నై, ముంబై, హైదరాబాద్, కేరళ వంటి ప్రాంతాల్లో నయనతారకు విలాసవంతమైన గృహాలు ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా ప్రైవేట్ జెట్ సహా పలు ఖరీదైన ఆస్తులు కూడా ఆమె సొంతమని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో విఘ్నేష్ శివన్ మాట్లాడుతూ.. "రూ.350 కోట్లను ఫిక్స్ డిపాజిట్‌గా పెట్టగలిగితే మా కుటుంబం ఎంతో సంతోషంగా జీవించగలదు" అని అన్నారు. ఆ మొత్తం ద్వారా సంవత్సరానికి సుమారు రూ.21 నుంచి రూ.24 కోట్ల వరకు వడ్డీ వస్తుందని, దాన్ని నెలవారీగా లెక్కిస్తే దాదాపు రూ.2 కోట్ల వరకు వస్తుందని తెలిపారు. రోజుకు సుమారు రూ.6 నుంచి రూ.7 లక్షల వరకు ఆదాయం ఉంటే కుటుంబ అవసరాలు సౌకర్యంగా నెరవేరుతాయని పేర్కొన్నారు. ఇప్పుడంతా తాను సంపాదన పెంపుపైనే దృష్టి పెట్టినట్లు విఘ్నేష్ వెల్లడించారు. ఖాళీ సమయం దొరికినప్పుడల్లా వ్యాపారవేత్తలతో మాట్లాడి వ్యాపార సలహాలు తీసుకుంటానని చెప్పారు. అయితే రూ.350 కోట్ల లక్ష్యానికి ఎంత దగ్గరలో ఉన్నారనే ప్రశ్నకు మాత్రం చిరునవ్వుతో సమాధానం దాటవేశారు. సోషల్ మీడియాలో మాత్రం నయనతార జీవనశైలిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వ్యక్తిగత మేకప్ సిబ్బంది, స్టైలిస్టులు, భద్రతా సిబ్బంది, ఫోటోషూట్లు, ప్రయాణాలు, విలాసవంతమైన నిర్వహణ ఖర్చులు కలిపితే రోజువారీ ఖర్చులు భారీగానే ఉంటాయని నెటిజన్లు అంచనా వేస్తున్నారు. అయితే డబ్బు కంటే వ్యక్తిగత గోప్యత, సౌకర్యాలకు నయనతార ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. విఘ్నేష్ వ్యాఖ్యలపై నయనతార మాత్రం ఇప్పటివరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **7036644111, 9490140565**

# షరతులులేని మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

- మారుమ్రోగిన 'మహిళా సంఘాల ఐక్యవేదిక 2కే రన్'




**అమరావతి, మే 7 :** జనగణన, డీలిమిటేషన్ వంటి షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే వాక్ మారుమ్రోగింది. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బందర్‌రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మృతివనం వరకు మహిళా నాయకులు, మహిళలు భారీ ప్రదర్శనగా తరలివచ్చి..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మహిళా వ్యతిరేక విధానాలపై తూర్పారబట్టారు. మహిళలు అడుగడుగునా కదం తొక్కుతూ, వారి హక్కుల పరిరక్షణ కోసం గళమెత్తారు. మహిళా రిజర్వేషన్ల అమలులో కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వక కాలయాపనకు పాల్పడుతోందని, జనగణన, డీలిమిటేషన్‌లకు బిల్లును ముడిపెట్టి మహిళల రాజ్యాంగబద్ధ హక్కులను అణచివేసే కుట్ర సాగుతోందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మహిళా సాధికారత పేరుతో మాయమాటలు చెప్పే బీజేపీ ప్రభుత్వం, అమలు విషయంలో మాత్రం మోసపూరిత రాజకీయాలకు దిగుతోందని ధ్వజమెత్తారు. 2కే రన్‌ను మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ప్రారంభించి మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ల అమలుపై మోదీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తోందని విమర్శించారు. జనగణన, డీలిమిటేషన్‌లకు మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టి అమలు కాకుండా అడ్డంకులు సృష్టించడం బీజేపీ రాజకీయ స్వలాభ కుట్రలో భాగమని మండిపడ్డారు. పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పద్మ మాట్లాడుతూ మహిళల పట్ల నిజమైన గౌరవం ఉంటే ఎలాంటి షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐప్వా రాష్ట్ర కార్యదర్శి నాగమణి, చైతన్య మహిళా సంఘం నాయకురాలు రాధ, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు కె.శ్రీదేవి, కేవీపీఎస్ నాయకుడు ఆండ్ర మాల్యాద్రి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి సావిత్రి అధ్యక్షత వహించగా, శ్రామిక మహిళా పోరం నుంచి ధనలక్ష్మి, ఏఐటీయూసీ నుంచి కొట్టు రమణ, సీఐటీయూ నుంచి సుబ్బారావమ్మ, జనవిజ్ఞాన వేదిక నుంచి లక్ష్మణరెడ్డి, జర్నలిస్టు వై.శాంతి, ఓర్సు భారతి, బంక ఝాన్సీ, దుర్గాసి రవణమ్మ, డి. సీతారావమ్మ, పి.రాణి, ఆర్.ఉమ, బి.శాంత, నాగూర్బీహు, అనితా షైనీ, కాజ శ్రీదేవి, కాట్రగడ్డ స్వరూపరాణి, పిన్నమనేని విజయ, కొరగంజి దుర్గాంబ, సంధ్య, గడ్డం ఝాన్సీ, దుర్గా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ వందన సమర్పణ చేశారు.




## మద్యం కుంభకోణం కేసు

### ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి హైకోర్టు షాక్

**అమరావతి, మే 7:** జగన్ పాలనలో జరిగిన మూడున్నర వేల కోట్ల మద్యం కుంభకోణంలో ఏ9 నిందితుడుగా ఉన్న ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి హైకోర్టు షాక్ ఇచ్చింది. ముందస్తు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. మద్యం రవాణా కేసు దర్యాప్తుకు సహకరించాలని పిటిషనర్‌ను ఆదేశించింది. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు జరిగాయని సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది శ్రీరాం వాదనలు వినిపించారు. వ్యాపార అవసరాల నిమిత్తం ఆయన విదేశాల్లో ఉన్నారని, దర్యాప్తునకు పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోర్టును అభ్యర్థించారు. అయితే ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ఆదినారాయణ రావు, కేసు నమోదు అయిన తర్వాతే నిందితుడు విదేశాలకు వెళ్లినట్లు, ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నాడని సమాచారం ఉందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఈ కేసులో ఇతర నిందితులకు కూడా విదేశాల్లో ఆశ్రయం లభిస్తున్నట్లు ఆరోపించారు. మరోవైపు, ఈ కేసులో అతడిని 'ప్రకటిత నేరస్థుడు'గా ప్రకటించాలన్న పిటిషన్ ట్రయల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్నట్లు ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు, ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అదే సమయంలో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డిని ట్రయల్ కోర్టులో లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది.

## అన్న క్యాంటీన్ నిర్వాహకులపై కమిషనర్ ఆగ్రహం

### సూపర్‌వైజర్ తొలగింపునకు ఆదేశం

**కర్నూలు, మే 7:** నగరంలోని వై.జంక్షన్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ నిర్వాహకులపై నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన క్యాంటీన్‌ను తనిఖీచేశారు. గతంలో తనిఖీ చేసిన సమ యంలో, ప్రస్తుతం సైతం టోకెన్ల కౌంటర్ వద్ద నిర్వాహకులు అందుబాటులో లేక పోవడంపై కమిషనర్ ఆగ్రహించారు. అన్న క్యాంటీన్ల సిటీ సూపర్ వైజర్‌కు ఫోన్ చేసి సం బంధిత నిర్వాహకుడిని మార్చాలని ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నా రని నిర్వా హకులు ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. టోకెన్ల పంపిణీ, భోజన వడ్డనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, క్యాంటీన్ పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు.

## టీడీపీ కార్యాలయానికి అన్ని అనుమతులు

**ఆదోని, మే 7:** టీడీపీ కార్యాలయ నిర్మాణానికి మున్సిపల్, కుడా నుంచి అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. గురువారం ఆమె క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్నూలు టీడీపీ కార్యాలయ భూమి పూజపై వైసీపీ నేత ఎస్వీ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. రెండెకరాలు కాదు అని ఒకటిన్నర మాత్రమే టీడీపీ కార్యాలయానికి కేటాయించినట్లు తెలిపారు. రెండు ఎకరాల స్థలం కేటాయించారని వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని స్పష్టంచేశారు. దేశంలోనే అత్యంత అబద్ధాల పార్టీ ఏదైనా ఉందంటే అది వైసీపీ అని అన్నారు. వైసీపీ హయాంలో నిర్మించిన ఆ పార్టీ కార్యాలయాలకు కనీస అనుమతులు లేవన్నారు. 90 శాతం నిర్మాణం పూర్తయ్యాక నోటీసులు రావడంతో ఆ అక్కసును మాపై వెళ్లగక్కుతున్నారని ఆమె మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మిగిలిన కొద్దిపాటి ఉనికిని కూడా కోల్పోక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ నాయకుడు మురళి పాల్గొన్నారు.



## ఓటరు జాబితాలో పారదర్శకత ఉండాలి

### సీఈవోకు వైసీపీ విన్నపం

### డిజిటల్ డేటా ఇవ్వాలని లేళ్ల అప్పిరెడ్డి డిమాండ్

### అక్రమ తొలగింపులపై ఆందోళన

**అమరావతి, మే 7:** రాష్ట్రంలో ప్రారంభం కానున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పూర్తి నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి (సీఈవో) విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితా వివరాలను సులభంగా సెర్చ్ చేసేందుకు వీలుగా డిజిటల్ ఫార్మాట్‌లో రాజకీయ పార్టీలకు అందజేయాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, అందులోని వివరాలు రాజకీయ పార్టీలకు స్పష్టంగా అందుబాటులో ఉండాలని అప్పిరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా, బూత్‌ల వారీగా వివరాలను సులభంగా వెలికితీసేలా డిజిటల్ డేటా ఇవ్వడం వల్ల అక్రమాలను అడ్డుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటరు జాబితాలో అనర్హుల చేరికలు, డూప్లికేట్ ఎంట్రీలు మరియు అర్హులైన ఓటర్ల పేర్లను అక్రమంగా తొలగించడం వంటి అంశాలపై తమ పార్టీ తీవ్ర ఆందోళనతో ఉందని స్పష్టం చేశారు. ఓటర్ల చేర్పులు, తొలగింపుల ప్రక్రియలో ఎన్నికల సంఘం అనుసరిస్తున్న నిబంధనలు, భద్రతా ప్రమాణాలను బహిర్గతం చేయాలని వైసీపీ కోరింది. "సరైన ప్రక్రియ పాటించకుండా ఏ ఒక్క నిజమైన ఓటరునూ ఓటు హక్కుకు దూరం చేయకూడదు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు రక్షణే ప్రధానం" అని అప్పిరెడ్డి పేర్కొన్నారు. స్వేచ్ఛాయుతమైన మరియు పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సంబంధిత డిజిటల్ ఓటరు డేటాను తక్షణమే పంపిణీ చేయాలని ఆయన సీఈవోను డిమాండ్ చేశారు.



## ఇక 'ఒకే గొడుగు' కిందకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సేవలు

### డిజిటలైజేషన్‌తో భూ సమస్యలకు చెక్

### కలెక్టర్ల సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్

### 22ఏ నుంచి 1.37 లక్షల ఎకరాల తొలగింపు

### సింగపూర్ తరహా 'సుపరిపాలన'పై ఫోకస్

**అమరావతి, మే 7:** రాష్ట్రంలో భూ పరిపాలనను మరింత పారదర్శకంగా, ప్రజాహితంగా మార్చేందుకు ప్రభుత్వం భారీ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ సేవలను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకురావాలని నిర్ణయించినట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగిస్తూ, రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిస్థాయిలో 'సిటిజెన్ ఫ్రెండ్లీ'గా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా మారిన భూ రికార్డులను పునర్నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. భూ వివాదాలను పరిష్కరించడమే లక్ష్యంగా ఇప్పటికే నిషేధిత భూముల జాబితా (22ఏ) నుంచి 1.37 లక్షల ఎకరాలను తొలగించామని వివరించారు. అడంగళు, పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు వేగంగా అందజేస్తున్నామని, నిర్దేశిత గడువులోగా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేసి 'భూ వివాదాల్లేని ఏపీ'ని నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు సాధించిన సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఇటీవల సింగపూర్ పర్యటనలో గమనించిన అంశాలను ప్రస్తావిస్తూ.. పాలనలో కచ్చితత్వం, అనుసంధానం, శాస్త్రీయత ఎలా మిళితం అయి ఉన్నాయో మంత్రి వివరించారు. అక్కడ గవర్నెన్స్ అంటే ఒక టీమ్ వర్క్ అని, అదే స్ఫూర్తితో ఏపీలో కూడా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మాత్రమే కాకుండా, 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' (సేవలను వేగంగా అందించడం) పై దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన 10 సూత్రాల ఆధారంగా 'స్వర్ణాంధ్ర 2047' విజన్ సాకారం కోసం ప్రతి కలెక్టర్ కట్టుబడి ఉండాలని సూచించారు. పెట్టుబడుల ఆకర్షణ ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే స్వయం సమృద్ధికి మార్గమని ఆయన పేర్కొన్నారు. నిర్ణయాలు తీసుకోవడంలో ఎలాంటి సంకోచం లేకుండా, సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు వర్షాలు

- ఉపరితల ద్రోణి ప్రభావంతో చల్లబడనున్న వాతావరణం
- ఈదురుగాలులతో కూడిన జల్లులకు అవకాశం

**హైదరాబాద్/అమరావతి, మే 7:** గత కొన్ని రోజులుగా భానుడి భగభగలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ ఉపశమనాన్ని కలిగించే వార్త చెప్పింది. కర్ణాటక నుండి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పుల వల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి, వాతావరణం చల్లబడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రతినిధులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అకాల వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండనుంది. ముఖ్యంగా జోగులాంబ గద్వాల, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని, ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు చెట్ల కింద ఉండరాదని, బహిరంగ ప్రదేశాల్లో తిరగవద్దని విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలోని ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా మరియు రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా కోతకు వచ్చిన పంటలు, కల్లాల్లో ఉన్న ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యపు రాశులపై టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు. ఎండల తీవ్రత నుంచి తాత్కాలిక ఉపశమనం లభించినప్పటికీ, పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





# పసిడి ధరలకు మళ్లీ రెక్కలు

**హైదరాబాద్, మే 7 :** బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి మరోసారి షాక్ తగిలింది. ఇటీవల కొంత తగ్గుముఖం పట్టిన పసిడి ధరలు మళ్లీ భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావంతో బంగారానికి డిమాండ్ పెరగడంతో ధరలు ఎగసిపడుతున్నాయి. గురువారం ఉదయం నమోదైన ధరల ప్రకారం హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,52,140కు చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,39,460గా నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,52,290గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,39,610గా కొనసాగుతోంది. గత కొన్ని రోజులుగా ధరలు తగ్గుతాయనే ఆశతో ఎదురుచూస్తున్న కొనుగోలుదారులకు ఈ పెరుగుదల నిరాశ కలిగిస్తోంది. ఇక వెండి ధరలు కూడా పెరిగాయి. కిలో వెండి ధరపై రూ.100 మేర పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,75,100గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.2,65,100గా కొనసాగుతోంది. చెన్నైలో కూడా కిలో వెండి ధర రూ.2,75,100గా ఉండగా, బెంగళూరులో రూ.2,65,100గా నమోదైంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అస్థిరత, అంతర్జాతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గుచూపుతున్నారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దీంతో బంగారం, వెండి ధరల్లో ఇంకా హెచ్చుతగ్గులు కొనసాగే అవకాశముందని విశ్లేషిస్తున్నారు.



# హోండా కార్లపై భారీ రాయితీలు

**న్యూఢిల్లీ, మే 7:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా తన పలు మోడళ్లపై భారీ డిస్కౌంట్లు ప్రకటించింది. ప్రస్తుత నెలలో మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ప్రత్యేక ఆఫర్ కింద వినియోగదారులు రూ.2.12 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు పొందే అవకాశం ఉందని కంపెనీ వెల్లడించింది. ఈ ఆఫర్లు ముఖ్యంగా హోండా ఎలివేట్, సిటీ, అమేజ్ మోడళ్లకు వర్తిస్తాయని తెలిపింది. నగదు రాయితీతో పాటు ఎక్సేంజ్ బోనస్, కార్పొరేట్ ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొంది. హోండా ఎలివేట్‌పై అత్యధికంగా రూ.2.12 లక్షల వరకు ప్రయోజనాలు లభించనున్నాయి. ప్రస్తుతం ఈ కారు ప్రారంభ ధర రూ.11.60 లక్షలుగా ఉంది. అలాగే హోండా సిటీపై రూ.1.56 లక్షల వరకు రాయితీ ఇస్తుండగా, అమేజ్ మోడల్‌పై రూ.67 వేల వరకు ప్రయోజనాలు అందిస్తోంది. ఈ ప్రత్యేక ఆఫర్లు మే 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని కంపెనీ స్పష్టం చేసింది. వినియోగదారులను ఆకర్షించడంతో పాటు విక్రయాలను పెంచే లక్ష్యంతో ఈ రాయితీలను ప్రకటించినట్లు ఆటోమొబైల్ వర్గాలు చెబుతున్నాయి. దేశీయ కార్ల మార్కెట్లో పోటీ పెరుగుతున్న నేపథ్యంలో పలు కంపెనీలు ఆకర్షణీయ ఆఫర్లతో వినియోగదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ముఖ్యంగా పండుగల సీజన్‌కు ముందు అమ్మకాలను పెంచేందుకు కార్ల తయారీ సంస్థలు భారీ డిస్కౌంట్లు ప్రకటిస్తున్నాయి.

# రికార్డు స్థాయికి ఎగుమతులు

**న్యూఢిల్లీ, మే 7 :** ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ భారత ఎగుమతులు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో దేశీయ గూడ్స్, సేవల ఎగుమతులు 4.59 శాతం వృద్ధి సాధించి 863.11 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రపంచ మార్కెట్లలో ఒడిదుడుకులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉన్నప్పటికీ భారత ఎగుమతులు స్థిరంగా పెరగడం విశేషమని అధికారులు పేర్కొన్నారు. సేవల రంగం, ఐటీ సేవలు, ఔషధ ఉత్పత్తులు, ఇంజినీరింగ్ వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచినట్లు సమాచారం. ముఖ్యంగా డిజిటల్ సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో భారత కంపెనీలకు అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ ఎగుమతులకు బలాన్నిచ్చింది. భారత ఆర్థిక వ్యవస్థకు ఎగుమతులు కీలక బలంగా మారుతున్నాయని, రాబోయే కాలంలో కొత్త వాణిజ్య ఒప్పందాలు, విదేశీ మార్కెట్ల విస్తరణతో మరింత వృద్ధి సాధించే అవకాశాలు ఉన్నాయని వాణిజ్య వర్గాలు భావిస్తున్నాయి.



# గ్రామీణ బ్యాంకులకు కొత్త సంస్కరణలు

**న్యూఢిల్లీ, మే 7 :** ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పనితీరును మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ బ్యాంకుల్లో సంస్కరణల కోసం రూపొందించిన 'వయబిలిటీ ప్లాన్ 2.0'కు కేంద్ర ఆర్థిక సేవల విభాగం ఆమోదం తెలిపింది. ఈ ప్రణాళిక 2025-26 నుంచి 2027-28 ఆర్థిక సంవత్సరాల వరకు అమల్లో ఉండనుంది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఆర్థిక స్థితి, పరిపాలనా వ్యవస్థ, పనితీరు పర్యవేక్షణను మెరుగుపరచడమే ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. గతంలో 2021-22 నుంచి 2024-25 వరకు అమలైన తొలి వయబిలిటీ ప్రణాళిక మంచి ఫలితాలు ఇవ్వడంతో ఇప్పుడు దాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని నిర్ణయించారు. కొత్త ప్రణాళికలో మొత్తం 30 పనితీరు ప్రమాణాలను చేర్చారు. కార్యాచరణ సామర్థ్యం, ఆస్తుల నాణ్యత, లాభదాయకత, వృద్ధి వంటి నాలుగు ప్రధాన అంశాల ఆధారంగా బ్యాంకుల పనితీరును అంచనా వేయనున్నారు. డిపాజిట్లు, రుణాల నిష్పత్తి, డిజిటల్ సేవల వినియోగం, రికవరీ శాతం, లాభదాయకత, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత బలోపేతం చేయడం, డిజిటల్ బ్యాంకింగ్‌ను విస్తరించడం, రైతులు మరియు గ్రామీణ ప్రజలకు రుణ సదుపాయాలను సులభతరం చేయడం ఈ ప్రణాళికలో కీలక భాగంగా ఉండనుంది. దేశవ్యాప్తంగా ఉన్న 28




ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడంతో పాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత మద్దతు అందించడంలో ఈ సంస్కరణలు కీలకంగా మారనున్నాయని అధికారులు భావిస్తున్నారు.

# ఇంధన ధరలపై కేంద్రం కీలక నిర్ణయం




**న్యూఢిల్లీ, మే 7 :** అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరుగుతున్నప్పటికీ దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలను స్థిరంగా కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్య ప్రజలపై అదనపు భారం పడకుండా చమురు మార్కెటింగ్ సంస్థలు భారీ నష్టాలను భరిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ చమురు ధర బ్యారెల్‌కు 102 డాలర్ల వద్ద కొనసాగుతోంది. భారత్ అధికంగా దిగుమతులపై ఆధారపడటం వల్ల అంతర్జాతీయ ధరల ప్రభావం దేశీయ మార్కెట్‌పై తీవ్రంగా పడుతోంది. అయినప్పటికీ పెట్రోల్‌పై లీటరుకు సుమారు రూ.14, డీజిల్‌పై రూ.18 వరకు నష్టాలను చమురు సంస్థలు భరిస్తున్నట్లు తెలుస్తోంది. డాలర్‌తో రూపాయి మారకపు విలువలో మార్పులు కూడా ఇంధన ధరలపై ప్రభావం చూపుతున్నాయి. రూపాయి బలహీనపడితే దిగుమతి వ్యయం పెరిగి, చమురు సంస్థలపై మరింత ఒత్తిడి పడుతోంది. అలాగే కేంద్ర ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర ప్రభుత్వాల వ్యాట్ పన్నుల కారణంగా రాష్ట్రాల వారీగా ఇంధన ధరల్లో తేడాలు కనిపిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, ఇరాన్-అమెరికా మధ్య జరుగుతున్న చర్చలు ప్రపంచ చమురు మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. హార్ముజ్ జలసంధి మార్గంలో చమురు సరఫరా పునరుద్ధరణపై అంతర్జాతీయంగా ఆశలు ఉన్నప్పటికీ పరిస్థితులు ఇంకా పూర్తిగా సాధారణ స్థితికి రాలేదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారులకు ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. 14.2 కిలోల గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధరను ప్రస్తుతం ఉన్న స్థాయిలోనే కొనసాగిస్తోంది. ఢిల్లీలో గృహ వినియోగ సిలిండర్ ధర రూ.913గానే ఉంది. అయితే వాణిజ్య వినియోగదారులకు మాత్రం ధరల పెరుగుదల తప్పలేదు. 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను సగటున రూ.993 వరకు పెంచినట్లు సమాచారం. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపారాలపై అదనపు భారం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఈవీకి ఆదరణ

**న్యూఢిల్లీ, మే 7:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. పెరుగుతున్న ఇంధన ధరలు, పర్యావరణంపై అవగాహన పెరగడం, ప్రభుత్వ ప్రోత్సాహకాల ప్రభావంతో వినియోగదారులు ఈవీల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. దీంతో గత నెలలో ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహనాల విక్రయాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని ఆటోమొబైల్ డీలర్ల సంఘాల సమాఖ్య వెల్లడించింది. ఏప్రిల్ నెలలో దేశవ్యాప్తంగా 23,506 ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహనాలు విక్రయమైనట్లు తెలిపింది. గత ఏడాది ఇదే నెలలో నమోదైన 13,421 యూనిట్లతో పోలిస్తే ఇది 75 శాతం కంటే ఎక్కువ వృద్ధి అని పేర్కొంది. ఈ విభాగంలో టాటా మోటార్స్ ముందంజలో నిలిచింది. కంపెనీ ఏప్రిల్‌లో 8,543 ఎలక్ట్రిక్ కార్లను విక్రయించింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 77 శాతం అధికం. మహీంద్రా అండ్ మహీంద్రా 5,413 యూనిట్లు విక్రయించగా, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ కూడా సుమారు 5 వేల ఎలక్ట్రిక్ కార్లను విక్రయించింది. కేవలం కార్లే కాకుండా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు కూడా భారీ డిమాండ్ నమోదైంది. ఏప్రిల్‌లో దేశవ్యాప్తంగా 1,48,740 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే ఇది దాదాపు 60 శాతం పెరుగుదల. ఈ విభాగంలో టీవీఎస్ మోటర్ కంపెనీ 37,683 యూనిట్లతో అగ్రస్థానంలో నిలిచింది. బజాజ్ ఆటో 32,898 వాహనాలు విక్రయించగా, ఏథర్ ఎనర్జీ 27,034 యూనిట్లు విక్రయించింది. అదేవిధంగా ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాల విక్రయాలు కూడా పెరిగాయి. గత నెలలో 64,549 ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాల విక్రయాలు




కూడా రెండింతలు పెరిగి 2,245 యూనిట్లకు చేరుకున్నాయి. ఇంధన ధరలు పెరుగుతుండటంతో పాటు ఛార్జింగ్ మౌలిక వసతులు మెరుగుపడటం, కొత్త మోడళ్లు మార్కెట్లోకి రావడం వల్ల రాబోయే నెలల్లో కూడా ఈవీ రంగం మరింత వేగంగా విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గల్ఫ్ ఉద్రిక్తతలతో మార్కెట్‌లో ఒడిదుడుకులు

**ముంబయి, మే 7 :** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. రోజంతా పరిమిత శ్రేణిలో కదలాడిన సూచీలు చివరికి ఫ్లాట్ ధోరణిలో స్థిరపడ్డాయి. అంతర్జాతీయంగా గల్ఫ్ ప్రాంత పరిణామాలు, అమెరికా-ఇరాన్ చర్చలపై ఇన్వెస్టర్లు దృష్టి సారించడంతో మార్కెట్లో జాగ్రత్త ధోరణి కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 114 పాయింట్లు తగ్గి 77,844.52 వద్ద నిలిచింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా స్వల్పంగా 4.30 పాయింట్లు కోల్పోయి 24,326.65 వద్ద ముగిసింది. ప్రధాన సూచీలు బలహీనంగా కనిపించినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మాత్రం లాభాల్లో కొనసాగాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.20 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.97 శాతం మేర పెరిగాయి. ఇది మధ్యతరహా, చిన్నతరహా షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కొనసాగుతున్నట్లు సూచిస్తోంది. రంగాల వారీగా ఆటో షేర్లు మంచి ప్రదర్శన కనబరిచాయి. మరోవైపు ఐటీ, ఎఫ్ఎంసీజీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాలు ఒత్తిడికి లోనయ్యాయి. ముఖ్యంగా హిందుస్థాన్ యూనిలీవర్, టీసీఎస్, టైటన్ వంటి ప్రముఖ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగియడంతో సూచీలపై ప్రభావం పడింది. మార్కెట్ నిపుణుల ప్రకారం నిఫ్టీకి 24,400 నుంచి 24,500 స్థాయిలు కీలక అవరోధంగా మారాయి. ఈ స్థాయిని అధిగమిస్తే మార్కెట్ మరింత పుంజుకునే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. మరోవైపు అమ్మకాల ఒత్తిడి పెరిగితే 24,000 స్థాయి కీలక మద్దతుగా




నిలవొచ్చని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా తగ్గాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం కుదిరే అవకాశాలపై వచ్చిన వార్తలతో బ్రెంట్ క్రూడ్ ధర 2.74 శాతం తగ్గి బ్యారెల్‌కు 98.50 డాలర్లకు చేరింది. చమురు ధరలు తగ్గడంతో పాటు అంతర్జాతీయ సానుకూల సంకేతాల ప్రభావంతో రూపాయి కూడా బలపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 15 పైసలు పెరిగి 94.24 వద్ద ట్రేడింగ్ ముగించింది.